నేటి దినపత్రిక
# సూర్య
శుక్రవారం 23 ఫిబ్రవరి 2024 పేజీలు 12
అమరావతి
గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్



## తరలిపోతున్న
# రక్షణ కవచం
### అక్రమార్జనే ప్రధాన ధ్యేయంగా ఇసుక తరలింపు

- పాలకులు అధికారులు కుమ్మక్కయ్యరంటున్న స్థానికులు
- పొంచి ఉన్న ప్రమాదం పరిష్కారం శూన్యం
- ఇసుక తరలింపుతో 10 గ్రామాలు 25వేల మంది జీవితాలు ప్రశ్నార్థకం
- ఉన్నతాధికారులు స్పందించాలని వినతి

**కృత్తివెన్ను ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్ :** తీర ప్రాంతంలో తుఫానుల సమయంలో గ్రామాలను సముద్ర ఉప్పెనల నుంచి రక్షణ కవచంలా కాపాడుతున్న ఇసుక దిబ్బలను కొంతమంది అక్రమ సంపాదన కోసం తరలించేస్తున్నారు. కృత్తివెన్ను మండలంలోని

మిగతా 2లో



## వాలంటీర్లు ప్రభుత్వంలో..
### త్వరలో భాగస్వామ్యం

- వాలంటీర్లకూ పేదల గుండెల్లో స్థానం కల్పించిన జగన్
- సేవకు మారుపేరుగా వాలంటీర్లకు సమాజంలో గుర్తింపు
- గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ పేదల గుండెల్లో నిలిచిన జగనన్న వాలంటీర్లకూ పేదల గుండెల్లో స్థానం కల్పించారని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ అన్నారు. ఉయ్యూరు మండలం, ఉయ్యూరు నగర పంచాయతీ పరిధిలోని ఉత్తమ వాలంటీర్లకు సత్కార కార్యక్రమం గురువారం ఉయ్యూరులో నిర్వహించారు.

మిగతా 3లో

## పది, ఇంటర్ పరీక్షల నిర్వహణకు
# పకడ్బందీ ఏర్పాట్లు



### పదవ పరీక్షా పత్రాల్లో.. తొలిసారిగా యూనిక్ క్యూఆర్ కోడ్

వివరాలు 2లో



### టెట్, డీఎస్సీ పరీక్షలకు ఏర్పాట్లు చేయాలి
అధికారులను ఆదేశించిన గుంటూరు జిల్లా కలెక్టర్

3

### 'తొలి అడుగు' ఎంట్రీ బాగుంది
డాక్టర్ పెమ్మసానితో తులసీ రామచంద్ర ప్రభు



గుంటూరు జిల్లా నేటిదినపత్రిక సూర్య బ్యూరో : 'నగరంలో' "తొలి అడుగు" ఫ్లెక్సీలు

2

# పకడ్బందీగా..
## ఇంటర్మీడియట్ పరీక్షలు



- అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం
- మార్చి 1 నుండి. ఇంటర్ పరీక్షలు
- జిల్లాలో 92 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు
- పరీక్షలు రాసేందుకు 57,538 విద్యార్థుల సిద్ధం

3 లో

(మొదటిపేజీ తరువాయి)

## వాలంటీర్లు ప్రభుత్వంలో త్వరలో భాగస్వామ్యం

ఈ కార్యక్రమంలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని వాలంటీర్లను సత్కరించారు. ఉయ్యూరు నగర పంచాయతీ పరిధిలో 5 మంది వాలంటీర్లకు సేవా రత్న, 170 మంది వాలంటీర్లకు సేవ మిత్ర, మొత్తం 175 మందిని సత్కరించగా, ఉయ్యూరు మండలంలో ఇద్దరికి సేవా వజ్ర, 5 మందికి సేవా రత్న, 189 మంది వాలంటీర్లకు సేవ మిత్ర, మొత్తం 196 మందికి సేవా పురస్కారాలు మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వాలంటీర్లను సేవా వజ్ర, సేవా రత్న, సేవ మిత్రలుగా వారి సేవలను గుర్తించి ప్రతి ఏడాది సత్కరిస్తున్న విషయం మంత్రి గుర్తు చేశారు. ఈ విధంగా ఉత్తమ వాలంటీర్లకు అందిస్తున్న నగదు పురస్కారాలు ఈ ఏడాది పెంపు చేసినట్లు మంత్రి తెలిపారు. జగనన్న కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేరుస్తున్న వాలంటీర్లను లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యుల కన్నా మిన్నగా చూసుకుంటున్నారని, సేవకు మారుపేరుగా వాలంటీర్లకు సమాజంలో గుర్తింపు తెచ్చారని అన్నారు. రాబోయే రోజుల్లో వాలంటీర్లను జగనన్న ప్రభుత్వంలో భాగస్వాములను చేయనున్నారని మంత్రి తెలిపారు. జగనన్న ఉంటేనే పింఛన్లు, రేషన్, అమ్మబడి, ఇళ్ల స్థలాలు, ఇళ్లు వస్తాయని, వారియర్స్ గా జగనన్నను మరల నిలబెట్టుకోవాల్సిన బాధ్యత వాలంటీర్లపై ఉందన్నారు. గ్రామాల్లో పట్టణాల్లో మిగిలిపోయిన పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఉయ్యూరు పట్టణాన్ని కలిసి అభివృద్ధి చేద్దామన్నారు. టిడ్కో ఇళ్లు త్వరలో లబ్ధిదారులకు అందజేయుటకు చర్యలు తీసుకుంటా మన్నారు. ఈ నెల 26వ తేదీ సోమవారం ఉదయం 11 గంటలకు టిడ్కో గృహ సముదాయం వద్ద అధికారులు, గుత్తేదారులతో సమావేశం నిర్వహించి సమీక్షిస్తామని అన్నారు. మిగిలి ఉన్న పనులు పునరుద్ధరించి, పూర్తి చేసి త్వరలో పేదలకు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉయ్యూరు మున్సిపల్ చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ, ఎంపీపీ చీలి పద్మ మార్కెట్ యార్డ్ చైర్మన్ వెంకటేశ్వరరావు, సిడిసి చైర్మన్ రాజులపాటి రామచంద్రరావు, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ జే. కొండలరావు, కమిషనర్ పి వెంకటేశ్వరరావు, ఎంపీడీవో జి లక్ష్మీదేవి, పట్టణ/రూరల్ పార్టీ నాయకులు, నగర పంచాయతీ కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## 'తొలి అడుగు' ఎంట్రీ బాగుంది

ప్రజాదరణ పొందుతున్నాయి. ఎక్కడ చూసినా ఇప్పుడు అదే చర్చ' అంటూ టిడిపి నాయకులు డా. పెమ్మసాని చంద్రశేఖర్ తో నగర ప్రముఖ నాయకులు తులసీరామ్ చంద్ర ప్రభు మాట్లాడారు. గుంటూరు ఈస్ట్, వెస్ట్‌లో ఉన్న నగర నాయకులు తులసి రామ్ చంద్రతో పాటు గుంటూరు ఈస్ట్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మొహమ్మద్ నసీర్ ను విడివిడిగా వారి వారి నివాసాల్లో పెమ్మసాని మర్యాదపూర్వకంగా గురువారం కలిశారు. ఈ సందర్భంగా టిడిపి ఈస్ట్ ఇంచార్జ్ నజీర్ మాట్లాడుతూ గత 25 ఏళ్లుగా గుంటూరు పార్లమెంటు పరిధిలో డా. పెమ్మసాని సేవలందిస్తున్నారని, చంద్రబాబుతో ఆయనకున్న సాన్నిహిత్యం కొద్దీ ఆ సేవలు మరింత వేగవంతం చేశారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో అందరం ఏకతాటిపై నడిచి టిడిపి విజయానికి దోహదం చేయాలని నసీర్ కోరారు. పెమ్మసాని రాకను పురస్కరించుకుని నసీర్ ఇంటికి అప్పటికే చేరుకున్న పలువురు టిడిపి డివిజన్, నియోజకవర్గ ముస్లిం నాయకులు కూడా ఆయనతో మాట్లాడేందుకు ఉత్సాహం చూపించారు. ప్రజల్లోకి రాకముందే ప్రజా నాయకుడిగా ఎదిగారని, టిడిపి అసెంబ్లీ, పార్లమెంట్ అభ్యర్థులకు తమ పూర్తి మద్దతును ఇస్తామని ఆ నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి కార్పొరేటర్లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# తరలిపోతున్న రక్షణ కవచం





(మొదటిపేజీ తరువాయి)

తీర పంచాయితీలైన పడతడిక, చిన్న గొల్లపాలెం, నిడమర్రు తదితర గ్రామాల పరిధిలో సముద్రం తీరం వెంబడి వేల ఎకరాల్లో ఇసుక దిబ్బలు సహజ సిద్ధంగా ఏర్పడినాయి. ఈ ఇసుక మేటలు తుఫానులు,సముద్రపు ఆటు పోటుల సమయంలో వచ్చే అలల తాకిడి నుండి గ్రామాలకు రక్షణగా నిలిచి కాపాడుతున్నాయి. ఎన్నో ఏళ్లుగా ఈ సముద్రపు ఇసుక దిబ్బలు గ్రామాలను ముంపు, కోత బారి నుంచి కాపాడుతున్నాయి అనేది జగమెరిగిన సత్యం. అయితే గత కొంతకాలం నుంచి సముద్రపు ఇసుకకు ఇతర ప్రాంతాలలో మంచి గిరాకీ ఉండడంతో కొంతమంది స్వార్థపరులు అక్రమంగా ఈ ఇసుకను ఒక ట్రక్కు రూ1000 నుంచి 6వేలు వరకు ఇతర జిల్లాలతో పాటు పక్క గ్రామాలకు భారీగా తరలిస్తున్నా గ్రామస్తులు చూసి చూడనట్లు ఉండడంతో ఆ ఇసుక కొండలు కరిగిపోతున్నాయి. ఈ పరిస్థితులను కొన్ని గ్రామాల వారు గ్రహించి ఇసుక తరలింపులను అడ్డుకున్నారు. అయితే మిగతా ప్రాంతాలలో ఆ గ్రామంలో ఉన్న రాజకీయ నాయకులను మచ్చిక చేసుకుని వారికి తాయలాలు ముట్టచేప్పి స్థానిక అధికారులను సైతం మభ్యపెట్టి ఇసుకను తరలిస్తున్నారు. ఈ పరిస్థితుల వల్ల 10 గ్రామాలలో సుమారు 25వేల మంది ప్రజలకు ప్రమాదం పొంచి ఉంది. బుధవారం పడతడిక పంచాయితీ పరిధిలోని దండుదారి గ్రామం నుంచి ఇదేచ్ఛగా ఇసుకను తరలిస్తున్నారు. సహజ సిద్ధంగా ఏర్పడిన ఈ ఇసుక మేటలు గ్రామాలను తుఫాన్ల సమయంలో సముద్రం ముందుకు చొచ్చుకు వచ్చినప్పటికీ ముంపునకు గురికాకుండా ఎంతగానో కాపాడుతూ సహాయపడుతున్నాయి. ఈ ఇసుక మేటలను తరలించటం పట్ల భవిష్యత్ లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు ఉంటాయి అని చెప్పేందుకు ఎటువంటి సందేహం లేదు.

### తుఫాను సమయంలో గ్రామాలను కాపాడేందుకు కరకట్ట నిర్మాణాలు

కృత్తివెన్ను పంచాయతీ పరిధిలో సుమారు రూ.33 కోట్లతో 13 కిలోమీటర్ల మేర కరకట్ట నిర్మాణం చేపట్టారు. ఈ నిర్మాణం వల్ల తుఫాన్ల సమయంలో గ్రామంలోకి సముద్రపు నీరు రాకుండా నిరోధించేందుకు అంత ఖర్చు పెట్టింది ప్రభుత్వం. అలాంటిది ప్రకృతిలో సహజంగా ఏర్పడి గ్రామాలను ముంపు బారి నుండి కాపాడుతున్న ఆ సహజ వనరులను తరలించడం వల్ల కొందరు లబ్ధి పొందుతున్నప్పటికీ ఎక్కువమంది నష్టపోతున్నారు. భవిష్యత్తులో సముద్రపు నీరు ముందుకు చొచ్చుకు రాకుండా ఉండేందుకు ఆ మూడు పంచాయతీలకు కరకట్ట నిర్మించాలి అంటే సుమారు రూ 100 కోట్లు పైబడి ప్రభుత్వం ఖర్చు చేయాల్సి ఉంటుంది. అంటే ప్రకృతి మనకిచ్చిన సహజ వనరులను దుర్వినియోగం చేసుకుంటే నష్టపోయేది స్థానిక గ్రామాల్లోని ప్రజలే. అందుకని ముందుగానే గ్రామస్తులు ఆ ఇసుక తరలింపును అడ్డుకుని ఆయా గ్రామాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

దీనిపై ఉన్నతాధికారులు స్పందించి ఇసుక తరలింపును అడ్డుకుని సముద్ర కోత, ముంపు నుండి గ్రామాలను కాపాడడంతో పాటు భవిష్యత్తులో ప్రభుత్వం వేల కోట్లు ప్రజాధనాన్ని ఖర్చు పెట్టకుండా కాపాడవచ్చు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రకృతి ప్రసాదించిన సహజ సిద్ధమైన ఇసుక మేటలను సంరక్షించి సముద్ర కోత నుంచి గ్రామాలను కాపాడాలని మండల ప్రజల ఆకాంక్ష.

# పదవ తరగతి పరీక్షా పత్రాల్లో.. తొలిసారిగా యూనిక్ క్యూఆర్ కోడ్



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మార్చిలో జరగనున్న పదవ తరగతి పరీక్షా పత్రాల్లో క్యూఆర్ కోడ్ నిక్షిప్తమై ఉందని ఎవరైనా విద్యార్థులు ప్రశ్నాపత్రం లీక్ చేస్తే ఎవరు చేశారో వెంటనే తెలిసిపోతుందని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు వెల్లడించారు. గురువారం ఉదయం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ రాష్ట్ర విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ తో కలిసి మంగళగిరి పాఠశాల విద్య కమిషనర్ కార్యాలయం నుండి పదవ తరగతి, ఇంటర్, టెట్, డీఎస్సీ పరీక్షల సన్నద్ధతపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పి రాజబాబు నగరంలోని వారి చాంబర్ నుండి జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ ఈనెల 27వ తేదీ నుండి వచ్చే మార్చి 9వ తేదీ వరకు టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(టెట్)పరీక్షలు, వచ్చే మార్చి నెల 2వ తేదీ నుండి 20వ తేదీ వరకు ఇంటర్ పరీక్షలు, మార్చి నెల 18వ తేదీ నుండి 30వ తేదీ వరకు పదవ తరగతి పరీక్షలు, మార్చి 15వ తేదీ నుండి జరగనున్న డీఎస్సీ పరీక్షలు చాలా కట్టుదిట్టంగా నిర్వహించాలన్నారు. జిల్లాలో ఈసారి మొత్తం 26,507 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాస్తున్నారన్నారు. అందులో 14,455 మంది బాలురు కాగా 12,052 మంది బాలికలు ఉన్నారన్నారు. పరీక్షల నిర్వహణకు 151 పరీక్ష కేంద్రాలను, 151 చీఫ్ సూపరింటెండెంట్ లను, డిపార్ట్మెంట్ అధికారులను ఏర్పాటు చేశామన్నారు. జిల్లా మొత్తం 10 రూట్లుగా విభజించి 10 మంది రూట్ అధికారులను, పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసేందుకు 19 సిట్టింగ్ స్క్వాడ్లను, 5 ఫ్లైయింగ్ స్క్వాడ్ లను నియమించామన్నారు. ప్రశ్నాపత్రాల్లో ప్రతి పేజీలోనూ ప్రత్యేకంగా తొలిసారిగా యూనిక్ క్యూఆర్ కోడ్ నిక్షిప్తమై ఉందని ఎవరైనా విద్యార్థి ప్రశ్నాపత్రాన్ని లీక్ చేస్తే వెంటనే అది ఏ అభ్యర్థి ఏ పరీక్షా కేంద్రం నుండి బయటపడిందో వెంటనే తెలుస్తుందన్నారు. పరీక్షలు రాసే విద్యార్థులకు ఈ విషయం పై పూర్తి అవగాహన కలిగించి వారిని అప్రమత్తం చేసి ప్రశ్నాపత్రాలు లీక్ కాకుండా నిరోధించాలన్నారు. ఈసారి పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు మంచి పురోగతి సాధించి మెరుగైన ఫలితాలు వచ్చేలా చూడాలన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ప్రశ్నాపత్రాలు రవాణా చేసే సమయంలో పోలీసు ఎస్కార్డు తప్పనిసరిగా ఉండాలన్నారు. పరీక్షల సీల్ చేసిన జవాబు పత్రాలు చీఫ్ సూపరింటెండెంట్ నుండి స్వీకరించేందుకు పోస్టల్ అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా నుంచి కలెక్టర్ తో పాటు సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ అదనపు జిల్లా పోలీస్ అధికారి జి వెంకటేశ్వరరావు, జిల్లా విద్యాధికారి తహెరా సుల్తానా, పరీక్షల సహాయ కమిషనర్ దేవిద్రాజు, జిల్లా ప్రజా రవాణా అధికారి వాణిశ్రీ, ఇంటర్ ఆర్ఐఓ రవికుమార్, పోస్టల్ శాఖ సూపర్నెంట్లు సుధాకర్, శ్రీనివాసు, డిఎంహెచ్వో గీతాబాయి, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# పది, ఇంటర్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు





**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్ :** జిల్లాలో పదో తరగతి, ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షలను విజయవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ.. పాఠశాల విద్య ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్, కమిషనర్ ఎస్.సురేష్ కుమార్, ఇంటర్మీడియెట్ విద్య కమిషనర్ సౌరభ్ గౌర్ తదితరులతో కలిసి గురువారం అమరావతి నుంచి పదో తరగతి, ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షలు తదితరాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, పాఠశాల విద్య, ఇంటర్మీడియెట్ అధికారులతో వర్చువల్‌గా సమావేశం నిర్వహించారు. పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టరేట్ వీసీ హాల్ నుంచి కలెక్టర్ ఎస్.డి ల్లీరావు.. అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ మార్చి 1 నుంచి 20వ తేదీ వరకు ఇంటర్, మార్చి 18 నుంచి 30 వరకు పదో తరగతి పరీక్షలు జరగనున్న నేపథ్యంలో జిల్లాలో వివిధ శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తూ పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఇంటర్మీడియెట్‌కు సంబంధించి 40,082 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు, 35,494 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మొత్తం 75,576 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు వివరించారు. అదే విధంగా పదో తరగతి పరీక్షలకు 33,007 మంది హాజరుకానున్నారని తెలిపారు. ప్రశ్నపత్రాల తరలింపు, బందోబస్తు ఏర్పాటు, భద్రతా చర్యలు, సీసీ కెమెరాల నిఘా, సిట్టింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్, వైద్య శిబిరాల ఏర్పాటు తదితర అంశాలపై ప్రత్యేకంగా దృష్టిసారించినట్లు వెల్లడించారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రానికి చేరుకునేలా ఆర్‌టీసీ ప్రత్యేక బస్సులు నడపనున్నామని.. హాల్ టికెట్‌తో ఉచితంగా ప్రయాణించేలా ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీరు, విద్యుత్ సరఫరాకు ఇబ్బంది లేకుండా చూస్తున్నట్లు కలెక్టర్ డిల్లీరావు తెలిపారు. సమావేశంలో జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి (డీఐఈవో) సీఎస్ఎస్ఎన్ రెడ్డి, డీఎస్ఈవో యూవీ సుబ్బారావు, ఏడీ కేఎన్‌వీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ




**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు సజావుగా జరిగేలా, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు వ్రాసేలా అవసరమైన చర్యలు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం కలక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, కస్టోడియల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మార్చి ఒకటో తేది నుంచి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలకు జిల్లాలో 92 కేంద్రాల్లో 57,538 మంది విద్యార్థులు హాజరవుతున్నారని, పరీక్షా కేంద్రాల్లో అవసరమైన అన్ని మౌలిక సౌకర్యాలు చీఫ్ సూపరింటెంట్లు ముందస్తుగా ఫిబ్రవరి 28 నాటికి పూర్తి స్థాయిలో పరిశీలించాలన్నారు. పరీక్షలు జరిగే సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా పరీక్ష కేంద్రాల పరిధిలోని సబ్ స్టేషన్లు వద్ద ప్రత్యేకంగా సిబ్బందిని నియమించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్ల తో పాటు ఫస్ట్ ఎయిడ్ కిట్ తో పరీక్ష కేంద్రాల వద్ద ప్రత్యేకంగా వైద్యశిబిరాలను ఏర్పాటు చేసేందుకు వైద్యాశాఖాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు నిర్దేశిత సమయానికే చేరవేసేలా ప్రత్యేక బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలుకు సంబంధిత తహశీల్దార్లు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షలకు సంబంధించి కాన్ఫిడెన్షియల్ మెటీరియల్ స్ట్రాంగ్ రూముల నుంచి స్ట్రోరేజ్ పాయింట్లకు, స్టోరేజ్ పాయింట్ల నుంచి పరీక్ష కేంద్రాలకు తరలించే సమయంలో సాయుధ పోలీస్ తో ఎస్కార్ట్ ఏర్పాటు చేసేలా పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తుతో పాటు, విద్యార్థులను తనిఖీ చేసి అనుమతించేందుకు మహిళా పోలీస్ లను ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాలకు నిర్దేశిత సమయానికే పేపర్లు తీసుకువెళ్ళటం, ఇన్విజలేటర్లతో సమయానికి విద్యార్థులకు అందించటం, ఆన్సర్ షీట్ లను తిరిగి ప్యాకింగ్ చేసి పోస్టల్ కార్యాలయాలకు తరలించే వరకు చీఫ్ సూపరింటెండెంట్లు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల్లోను, పరీక్ష కేంద్రాల సమీపంలోని జిరాక్స్ మిషన్లు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్ ఫోన్లు అనుమతి లేదని, విద్యార్థులతో పాటు, విధులు కేటాయించిన అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సెల్ ఫోన్ తీసుకువెళ్ళరాదన్నారు. చీఫ్ సూపరింటెండెంట్ మాత్రమే సమాచారం తెలిపేందుకు ఇంటర్మీడియట్ బోర్డు ఇచ్చిన ఫీచర్ ఫోన్ ప్రిన్సిపల్ గది వరకు అనుమతించటం జరుగుతుందన్నారు. పరీక్ష కేంద్రాలలో సీసీకెమరాలు ఏర్పాటు చేయటం జరిగిందని, రాష్ట్ర స్థాయిలోని అధికారులతో పాటు, కలెక్టరేట్ కార్యాలయంలోని కంట్రోల్ రూంలో పరీక్ష నిర్వహణను నిరంతరం పర్యవేక్షించటం జరుగుతుందన్నారు. ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ బోర్డు జారీ చేసిన మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటిస్తూ అధికారులు సమన్వయంతో బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు. సమావేశంలో ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ బోర్డు ఆర్ ఇ ఓ జి.కె.జుబేర్, పరీక్షల స్పెషల్ ఆఫీసర్ పద్మావతి, డిఈఓ శైలజ, డీఈసీ మెంబరు బాలామోహన్, విద్యుత్, పోలీసు, ఆర్టీసీ శాఖాధికారులు, చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, కస్టోడియల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టెట్, డీఎస్సీ పరీక్షలకు ఏర్పాట్లు చేయాలి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** జిల్లాలో ఇంటర్మీడియట్, 10వ తరగతి, టెట్, డీఎస్సి పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి స్థాయిలో చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం తాడేపల్లిలోని విద్యా శాఖ కార్యాలయం నుంచి రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ , విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్, స్కూల్ ఎడ్యుకేషన్ కమీషనర్ సురేష్ కుమార్, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమిషనర్ సౌరబ్ గౌర్ ఇంటర్మీడియట్, 10వ తరగతి, టెట్, డీఎస్సి పరీక్షలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వచ్చే నెల అంతా పరీక్షలకాలం దాదాపు 20 లక్షల మంది వివిధ పరీక్షలకు హాజరవుతున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ గత రెండేళ్లుగా పూర్తి కట్టుదిట్టమైన చర్యలతో పకడ్బందీగా పరీక్షలను నిర్వహించినట్లే , ఈసారి కూడా పరీక్షలను నిర్వహించాలన్నారు. అధికారులందరూ పరీక్షా కేంద్రాల్లోని ఏర్పాట్లను ముందుగానే పరిశీలించి మరోసారి అన్ని సక్రమంగా ఉన్నట్లుగా నిర్ధారించుకోవాలని సూచించారు. కింది స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అధికారులందరు పూర్తి సమన్వయంతో పనిచేసి పరీక్షలను విజయవంతంగా నిర్వహించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీసీ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడు తూ జిల్లాలో ఇంటర్మీడియ ట్, 10వ తరగతి, డీఎస్సి, టెట్ పరీక్షల నిర్వహణ కోసం పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మార్చి 1వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నిర్వహించే ఇంటర్ పరీక్షలకు, మార్చి 18వ తేదీ నుంచి నిర్వహించే పదవ తరగతి పరీక్షల కోసం ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్స్ ఏర్పాటు చేసి పరీక్షలను తనిఖీ చేయాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో నిరంతరం విద్యుత్ సరఫరా జరగాలని, ఫ్యాన్లు, లైటింగ్ ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాలకు ఆర్టీసీ బస్సులతో రవాణా సౌకర్యం కల్పించాలన్నారు. పరీక్షలు జరిగే రోజు 100 మీటర్లలోపు ఉండే జిరాక్స్ సెంటర్లను బంద్ చేయించాలన్నారు. అన్ని పరీక్ష కేంద్రాలలో ఫస్ట్ ఎయిడ్ కిట్ తో పాటు ఒక నర్సును ఏర్పాటు చేయాల న్నారు. ఎలాంటి మాస్ కాపీయింగ్ జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అప్రమత్తంగా ఉంటూ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పరీక్ష కేంద్రాలను సెల్ ఫోన్ ఫ్రీ జోన్ గా ప్రక టించడం జరిగిందని, కావున ఏ సిబ్బంది కూడా సెల్ ఫోన్ లను ఉపయోగించరాదన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజా, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ బోర్డు ఆర్.ఐ.ఓ జి కె జుబేర్, డీఈఓ శైలజ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షా పత్రాల్లో తొలిసారిగా యూనిక్ క్యూఆర్ కోడ్

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మార్చిలో జరగనున్న పదవ తరగతి పరీక్షా పత్రాల్లో క్యూఆర్ కోడ్ నిక్షిప్తమై ఉందని ఎవరైనా విద్యార్థులు ప్రశ్నాపత్రం లీక్ చేస్తే ఎవరు చేశారో వెంటనే తెలిసిపోతుందని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు వెల్లడించారు. గురువారం ఉదయం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ రాష్ట్ర విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ తో కలిసి మంగళగిరి పాఠశాల విద్య కమిషనర్ కార్యాలయం నుండి పదవ తరగతి, ఇంటర్, టెట్, డీఎస్సీ పరీక్షల సన్నద్ధతపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పి రాజాబాబు నగరంలోని వారి చాంబర్ నుండి జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ ఈనెల 27వ తేదీ నుండి వచ్చే మార్చి 9వ తేదీ వరకు టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(టెట్)పరీక్షలు, వచ్చే మార్చి నెల 2వ తేదీ నుండి 20వ తేదీ వరకు ఇంటర్ పరీక్షలు, మార్చి నెల 18వ తేదీ నుండి 30వ తేదీ వరకు పదవ తరగతి పరీక్షలు, మార్చి 15వ తేదీ నుండి జరగనున్న డీఎస్సీ పరీక్షలు చాలా కట్టుదిట్టంగా నిర్వహించాలన్నారు. జిల్లాలో ఈసారి మొత్తం 26,507 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాస్తున్నారన్నారు. అందులో 14,455 మంది బాలురు కాగా 12,052 మంది బాలికలు ఉన్నారన్నారు. పరీక్షల నిర్వహణకు 151 పరీక్ష కేంద్రాలను, 151 చీఫ్ సూపరింటెండెంట్ లను, డిపార్ట్మెంట్ అధికారులను ఏర్పాటు చేశామన్నారు. జిల్లా మొత్తం 10 రూట్లుగా విభజించి 10 మంది రూట్ అధికారులను, పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసేందుకు 19 సిట్టింగ్ స్క్వాడ్లను, 5 ఫ్లైయింగ్ స్క్వాడ్ లను నియమించామన్నారు. ప్రశ్నాపత్రాల్లో ప్రతి పేజీ లోనూ ప్రత్యేకంగా తొలిసారిగా యూనిక్ క్యూఆర్ కోడ్ నిక్షిప్తమై ఉందని ఎవరైనా విద్యార్థి ప్రశ్నాపత్రాన్ని లీక్ చేస్తే వెంటనే అది ఏ అభ్యర్థి ఏ పరీక్షా కేంద్రం నుండి బయటపడిందో వెంటనే తెలుస్తుందన్నారు. పరీక్షలు రాసే విద్యార్థులకు ఈ విషయం పై పూర్తి అవగాహన కలిగించి వారిని అప్రమత్తం చేసి ప్రశ్నాపత్రాలు లీక్ కాకుండా నిరోధించాలన్నారు. ఈసారి పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు మంచి పురోగతి సాధించి మెరుగైన ఫలితాలు వచ్చేలా చూడాలన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ప్రశ్నాపత్రాలు రవాణా చేసే సమయంలో పోలీసు ఎస్కార్టు తప్పనిసరిగా ఉండాలన్నారు. పరీక్షల సీల్ చేసిన జవాబు పత్రాలు చీఫ్ సూపరింటెండెంట్ నుండి స్వీకరించేందుకు పోస్టల్ అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా నుంచి కలెక్టర్ తో పాటు సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ అదనపు జిల్లా పోలీస్ అధికారి జి వెంకటేశ్వరరావు, జిల్లా విద్యాధికారి తాహెరా సుల్తానా, పరీక్షల సహాయ కమిషనర్ దేవిద్రాజు, జిల్లా ప్రజా రవాణా అధికారి వాణిశ్రీ, ఇంటర్ ఆర్ఐఓ రవికుమార్, పోస్టల్ శాఖ సూపరింటెంట్లు సుధాకర్, శ్రీనివాసు, డీఎంహెచ్ఓ గీతాబాయి, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.



## నేటి నుండి హంసలదీవికి ప్రత్యేక ఆర్టీసీ సర్వీసులు

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** మాఘపౌర్ణమిని పురస్కరించుకుని ప్రత్యేక ఆర్టీసీ బస్సులను నడుపుతున్నట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ కె.హనుమంతరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రయాణికులకు భక్తులకు మాఘ పౌర్ణమి హంసలదీవి తిరనాళ్ళకు సముద్ర స్నానాలను పురస్కరించుకుని 23 వ తేది శుక్రవారం సాయంత్రం నుండి శనివారం సాయంత్రం ప్రత్యేక ఆర్టీసీ బస్సులను నడుపుతున్నట్లు ఈ సౌకర్యాన్ని భక్తులు, ప్రయాణికులు వినియోగించుకుని హంసలదీవి సముద్ర స్నానాలను ఆచరించి వేణుగోపాలస్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించాలని ఆయన కోరారు.

## చవట సంతోషి రూపా దేవికి సేవ రత్న అవార్డు



**నందిగామ, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్:** పట్టణానికి చెందిన 11వ వార్డులో వాలంటీర్ చవట సంతోషి రూపా దేవికి సేవ రత్న అవార్డు వరించింది. శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు చేతులు మీదుగా సంతోషికి సత్కరించారు. సంతోషి వాలంటీర్ పరిధిలో 99 ఏళ్లకు, 28 పెన్షన్, 12 చేయూత అందిస్తున్నారు. తన పరిధిలో కొత్తగా 30 రేషన్ కార్డులను, 14 ఇళ్ల పట్టాలను, 73 ఆర్యశ్రీ కార్డును అందజేసి వార్డు ప్రజల మన్ననలను పొందారు. సంతోషికి అవార్డు రావడంతో పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

## వెలగా సంజయ్‌కు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల నివాళులు



**నందిగామ, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్:** మండలంలోని లింగాలపాడు గ్రామంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వెలగా సత్యనారాయణ కుమారుడు సంజయ్ కృష్ణ (9) అనారోగ్యంతో మృతి చెందడంతో గురువారం చిన్నారి భౌతికకాయాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులు శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు, శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు..

## సౌమ్య సమక్షంలో ఏవన్ శ్రీను జన్మదిన వేడుకలు



**నందిగామ, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్:** పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సమక్షంలో టిడిపి పట్టణ ఉపాధ్యక్షులు కొప్పాకుల(ఏ వన్) శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కటింగ్ నిర్వహించిన అనంతరం పలువురు శ్రీనుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఏచూరి రాము, కసర్ల లక్ష్మీనారాయణ, వడ్డెల్లి సాంబశివరావు, షేక్ కాజా, అసిమ్ భాష తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ జీవ ధ్వజ యంత్ర పునః ప్రతిష్ఠ



**నందిగామ, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్:** గ్రామ కమిటీ ఆధ్వర్యంలో వి. అన్నవరం గ్రామంలో గురువారం నిర్వహించిన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ జీవ ధ్వజ యంత్ర పునః ప్రతిష్ఠ కార్యక్రమంలో శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు స్వాగతం పలికి.. ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావుని స్వామివారి శేష వస్త్రం తో సత్కరించిన ఆలయ పండితులు వేదాశ్వీర్వచనాలు అందజేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పెద్ద ఎత్తున భక్తులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడే రామాలింగేశ్వర స్వామి రథోత్సవం



**నందిగామ, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్:** పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ సుఖశామ లాంబా సమేత రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా నాల్గవ రోజు గురువారం ఆలయ ఈవో గంగాధర్ ఆలయ అనువంశిక ధర్మకర్త మురళి రాఘవ కుమార్ పర్యవేక్షణలో ఆలయ స్థానాచార్యులు ముదిగొండ శశాంక మౌళి, పురోహితులు సన్నిధానం కిషోర్ శర్మ, ఆలయ ఉప అర్చకులు దండిభట్ల భాస్కర్ కృష్ణశాస్త్రి, ఆలయ ముఖ్య అర్చకులు యడవల్లి సీతారామ కృష్ణ ప్రసాద్, దేవంభట్ల పవన్ కుమార్ ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చారణ రామలింగేశ్వర స్వామి వారికి మహన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకలు, విశేష అర్చనలు జరిగాయి. సుఖ శ్యామలాంబ అమ్మవారికి పార్వతిదేవిగా భక్తులకు దర్శన మిచ్చింది. అమ్మవారికి కుంకుమార్చనలు మూలమంత్ర హోమాది క్రతువులు, బలిహరణ, శేష వాహనంపై గ్రామోత్సవం, రాత్రి ఆలయం వద్ద కళావేదికపై చిన్నారుల కూచిపూడి భరతనాట్య ప్రదర్శనలు అందర్నీ ఆకట్టుకున్నాయి. శుక్రవారం సాయంత్రం నందిగామ కు తలమానికమైన 25 అడుగుల నూతన పెద్ద రథం పై 33 ప్రమదగణాలు దేవతామూర్తులతో సర్వాంగ సుందరంగా తయారైన పెద్దరథం విద్యుత్ దీప కాంతుల నడుమ శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు శ్రీ సుఖశామలాంబా సమేత రామలింగేశ్వర స్వామి రథోత్సవం కన్నుల పండుగ నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో గంగాధర్ తెలిపారు, ఈ పవిత్ర కార్యక్రమానికి పరిసరాల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## జగనన్న లేఔట్‌లో ఇంటి స్థలాలకు శంకుస్థాపన



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మచిలీపట్నం నగర పాలక సంస్థ పరిధిలోని 23వ డివిజన్‌లో జగనన్న లేఔట్‌లో ఇంటి స్థలం వచ్చిన లబ్ధిదారులతో నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జ్ పేర్ని కృష్ణ మూర్తి (కిట్టు) శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చిటికిన వెంకటేశ్వరమ్మ, మాజీ మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్ మడపాటి విజయలక్ష్మి, పట్టణ అధ్యక్షులు షైక్ సిలార్ దాదా, సీనియర్ నాయకులు బొర్రా విఠల్, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, వివిధ డివిజన్ల ఇంచార్జ్‌లు, వైఎస్సార్సీపీ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## పైప్‌లైన్ నిర్మాణ పనులు ప్రారంభం



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** 7వ డివిజన్ లో 7.52 లక్షలతో సి.సి.రోడ్, 4.92 లక్షలతో పైప్ లైన్ నిర్మాణ పనులను మచిలీపట్నం నియోజకవర్గ ఇంచార్జి పేర్ని కృష్ణమూర్తి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్లు శీలం భారతి, మాడపాటి విజయలక్ష్మి, వైఎస్సార్సీపీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ ముట్టడికి అనుమతి లేదు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ సచివాలయం ముట్టడికి పర్మిషన్ లేదని పోలీసులు నోటసు అందచేస్తున్నారు. రాష్ట్ర డిజి పి కార్యాలయ ఆదేశాల మేరకు అవనిగడ్డ 3 వ వార్డుకు చెందిన నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ఆది రాంమోహన్‌కు గురువారం రాత్రి నోటీస్ 149 సిఆర్‌పిసిని పోలీసులు అందచేశారు. ఈ నెల 22 వ తేది శుక్రవారం డిఎస్సీ విద్యార్థులకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన సచివాలయ ముట్టడి కార్యక్రమానికి ఏ విధమైన అనుమతులు లేవని రాంమోహన్ పాల్గొనబోతున్నట్లు సమాచారం ఉందని పోలీసు వారు తీసుకునే చట్టపరమైన చర్యలకు బాధ్యులు అవుతారని ఈ నోటీస్ ద్వారా తెలియచేసి రాత్రి తెల్లవారులు రాంమోహన్ ఎటూ కదలకుండా ఇరువురు కానిస్టేబుల్స్‌ను రాంమోహన్ గృహం వద్ద బందోబస్తు నిర్వహించారు.

# తీర ప్రాంత క్రీడాకారులు రాణించాలి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** తీర ప్రాంత గ్రామాల్లో ఉన్న క్రీడాకారులు ప్రావీణ్యత సాధించి అవార్డులు పొందాలని ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంక్షేమ సంఘం అధ్యక్షులు, జనసేన పార్టీ నేత, రాష్ట్ర బీసీ నాయకులు చిలకలపూడి పాపారావు అన్నారు. గుడ్ మార్నింగ్ అవనిగడ్డ కార్యక్రమంలో భాగంగా కోడూరు మండల పరిధిలోని పాలకాయ తిప్ప గ్రామంలో చిలకలపూడి పాపారావు గురువారం పర్యటించి క్రీడాకారులకు క్రికెట్ కిట్ల ను అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీర ప్రాంత గ్రామాల్లో మట్టి లో మాణిక్యాల వంటి క్రీడాకారులు ఉన్నారని, అనేక మంది జాతీయ, అంత ర్జాతీయ స్థాయిలో క్రీడాకారులు తీర ప్రాంత గ్రామాల నుంచి వచ్చారని చెప్పా రు. ప్రతి ఒక్కరు కూడా వారు ఎంచుకున్న క్రీడల్లో మంచి గుర్తింపు పొంది, ఉన్నత స్థాయికి చేరుకోవాలని చిలకలపూడి పాపారావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు మర్రే గంగయ్య, కోట రాం బాబు, మాజీ సర్పంచ్ కొక్కిలిగడ్డ సముద్రాలు, కాగిత రామారావు, కడవకొల్లు రంగ, కొక్కిలిగడ్డ శ్రీనివాస్, చిలకలపూడి నారాయణరావు, మత్తి సుబ్రమణ్యం, బొప్పన వృద్ధి, చెన్ను శ్రీనివాసరావు,పీత సుబ్బారావు, అవనిగడ్డ వెంకటేశ్వరరావు, దాసరి శేఖర్ సైకం వెంకట కృష్ణారావు జనసేన, టిడిపి నేతలతో పాటు స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

# అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేత



**నందిగామ, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్:** ఎస్ఎఫ్ఐ, యుటీఎఫ్ ఆధ్వర్యంలో 10వ తరగతి మోడల్ పరీక్షల్లో అధిక మార్కులు సాధించిన విద్యార్థులు బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమంలో కృష్ణా, గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ కె.యస్. లక్ష్మణ్ రావు పాల్గొన్నారు. స్థానిక నందిగామ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో నందిగామ మండల వైజ్ గా అధిక మార్కులు సాధించిన వారికి బహుమతులు ప్రదానోత్సవం కార్యక్రమం నిర్వహించారు. మండలం ఫస్ట్, సెకండ్, మూడోవ బహుమతులు ఇచ్చారు.మండల మొదటి బహుమతి నారాయణ టెక్నో హై స్కూల్, విద్యార్థి డి పుష్కర– 94 మార్కులు,రెండోవ బహుమతి కాకతీయ అపోలో స్కూల్ విద్యార్థి కోమటి, హర్షిత్, మూడోవ బహుమతి శ్రీ విద్య స్కూల్ డి, హిమశ్రీ విజేతలుగా నిలిచారు.ఈ సందర్భంగా కృష్ణా,గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ కె.యస్.లక్ష్మణ్ రావు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు ఏప్రిల్ నుంచి జరుగుతున్న పదోతరగతి పబ్లిక్ పరీక్షల లో అధిక మార్కులు సాధించాలని ఆయన విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. చైతన్య కళాశాల డైరెక్టర్ అమర్నేని.కార్తీక్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించే భవిష్యత్తులో ఉన్నత స్థానాలు అధిరోహించాలని అన్నారు. ఇప్పుడున్న పోటీ ప్రపంచంలో విద్యార్థులు విద్య ఎంతో కీలకమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు గోపి నాయక్,నందిగామ జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు విజయ లక్ష్మి,ఎస్ఎఫ్ఐ నందిగామ డివిజన్ అధ్యక్షుడు పాటి, రవి కుమార్, ప్రేమ్ కుమార్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవలో వాలంటీర్ వ్యవస్థ అద్భుతం





**పెడన, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన వాలంటీర్లు ప్రజా సేవలో అద్భుతంగా పనిచేశారని పెన్షన్ల సైతం తెల్లవారి కోడి కుసి సమయానికి అవ్వ తాతలకు చేతిలో పెన్షన్ లు అందజేసే వారిని అటువంటి వాలంటీర్ వ్యవస్థ అద్భుతంగా స్వచ్ఛంద సేవగా పనిచేయటం గొప్ప విషయమని నియోజకవర్గ వైసిపి ఇంచార్జ్ ఉప్పాల రమేష్(రాము)అన్నారు. ఈ మేరకు వ్యవసాయ మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో గురువారం వాలంటీర్లకు వందనం అనే కార్యక్రమంను ప్రభుత్వ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పెడన, గూడూరు, బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాలకు చెందిన 1150 మంది వాలంటీర్లకు సేవ వజ్రా, సేవారత్న, సేవా మిత్రా పురస్కారాలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఉప్పాల రాము అందజేశారు. వాలంటీర్లకు మెడల్స్, శాలువాలు వేసి ప్రశంసా పత్రాలను ఆయన అందించారు. తొలుత కృష్ణ జడ్పీ చైర్మన్ ఉప్పాల హారిక వైసిపి నాయకులతో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఉప్పాల రాము మాట్లాడుతూ భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసి అన్ని వర్గాల ప్రజలకు ఇళ్ల ముంగిట మెరుగైన సేవలు అందిస్తున్నారని కొనియాడారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ పేద మధ్యతరగతి వర్గ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పరిపాలన అందిస్తున్నారని పేర్కొన్నారు. నవరత్నాలు పథకాల ద్వారా రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో సీఎం వైఎస్ జగన్ కు వాలంటీర్లు అందరూ మద్దతు ఇవ్వాలని కోరారు. ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి వైయస్ జగన్ కు అండగా నిలిచి పెడన ఎమ్మెల్యేగా తనకు ఒక అవకాశం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పెడన మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగకుమారి ప్రసాద్, ఎంపీపీలు రాజులపాటి వాణి అచ్యుతరావు, కునసాని తాతాజీ, వేలివేల చినబాబు, సంఘ మధుసూదన్ రావు, జడ్పిటిసిలు వేముల సురేష్, మైలారత్నకుమారి, మలిశెట్టి వెంకటరమణ రాజబాబు, ఏపిఎస్ఆర్టిసి రీజనల్ చైర్మన్ పిన్నింటి మహేష్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్లు గరికపాటి చారుమతి, కొల్లాటి బాలగంగాధర్, వైసిపి మైనార్టీ, వర్తక వాణిజ్యం విభాగాల జిల్లా అధ్యక్షులు అయూబ్ ఖాన్, మాత వెంకట సుబ్బారావు, వైసిపి పెడన, గూడూరు, బంటుమిల్లి, కృత్తివెన్ను మండల అధ్యక్షులు బండారు మల్లి, కొండవీటి నాగబాబు, పర్ణం పెదబాబు, సుజ్ఞానం మహేష్, వైదాని వెంకట్రావు, లోయ ఆంజనేయులు, మండల సచివాలయాల కన్వీనర్లు మతిన్ ఖాన్, కొప్పర్తి సుబ్బారావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కటకం ప్రసాద్, యాదండెడ్డి వరప్రసాద్, నేతల కుటుంబరావు, గుడిసేవ శీను, అంకెం గిరిబాబు, పట్టపు నాగేశ్వరరావు, తిరుమని శ్రీనివాస్, గోరిపర్తి రవికుమార్, కొసనం కరుణాకుమారి, తిప్ప లక్ష్మీనరసమ్మ, వీరంకి నరసింహ, మొహమ్మద్ సాహెబ్ (మున్నా), జక్కు ధర్మరాయుడు, జక్కు రాజేష్, జన్యావుల ఝాన్సీ, పాము పుష్ప, కోమట్ల అనిల్, బాబులాల్, మట్టా నాగబాబు, పరస రాజేష్, జల్ల భూపతి, అబ్దుల్ ఖాదర్ జిలాని, రౌతుల ప్రసాద్, మందపాటి ప్రదీప్, పోతర్లంక నాని, రక్సిసు వెంకట్రామయ్య, బుర్ర మహేష్, కోడూరి శీను, వరుదు రామకృష్ణ, ముత్యాల మురళి తదితరులు పాల్గొన్నారు.

# విఐటి - ఏపి విశ్వవిద్యాలయంలో రెండు రోజుల వి-టాప్ 2024 టెక్ ఫెస్ట్ ప్రారంభం




తుళ్లూరు మేజర్ న్యూస్ : సాంకేతిక విద్యలో అగ్రగామి విద్యా సంస్థ అయిన విఐటి-ఏపి విశ్వవిద్యాలయంలో రెండు రోజుల V-TAPP' 2024 (విఐటి - ఏపి టెక్నికల్ ఫెస్ట్)ను గురు వారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ బుద్ధ చంద్రశేఖర్ (చీఫ్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్, AICTE, మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్, భారత ప్రభుత్వం) మరియు గౌరవ అతిథిగా విఠల్ మద్యాల్కర్ (డైరెక్టర్ ఐబీఎం ఇన్నోవేషన్ సెంటర్ ఫర్ ఎడ్యుకేషన్) హాజర య్యారు. వివిధ కళాశాలలు, విశ్వవిద్యాలయాలు మరియు విద్యా సంస్థల నుండి విద్యార్థులు ఈ టెక్నికల్ ఫెస్ట్ లో పాల్గొన్నారు వి టాప్ 2024లో విద్యార్థులు తమ సాంకేతిక నైపుణ్యాన్ని ప్రదర్శిం చడానికి, ఇంటరాక్టివ్ సెషన్‌లలో పాల్గొనడానికి మరియు కొత్త నైపుణ్యాలను సంపాదించడానికి డైనమిక్ ప్లాట్‌ఫారమ్‌గా పనిచేస్తుంది. "జ్ఞానాన్ని వర్తింప జేయండి, జీవితాన్ని మెరుగుపరచండి" అనే నినాదంతో ఈ ఫెస్ట్, విద్యార్థులకు వారి ప్రతిభను మరియు వినూత్న ఆలోచనలను ప్రదర్శించడానికి అసాధారణమైన అవకాశాలను అందించడం ఈ లక్ష్మే ఈ టెక్నికల్ ఫస్ట్ ముఖ్య ఉద్దేశ్యం. ముఖ్య అతిథి డాక్టర్ బుద్ధ చంద్రశేఖర్ (చీఫ్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్, AICTE, మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్, భారత ప్రభు త్వం) మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం (NEP) విద్య యొక్క ప్రపం చీకరణను ప్రోత్సహిస్తుందని, భారతదే శాన్ని ఒక ప్రముఖ ప్రపంచ నాలెడ్జ్ హబ్‌గా నిలబెడుతుంది తెలియచేసా రు. విఐటి -ఏపి విశ్వవిద్యాలయం తన అంతర్జాతీయ టెక్ ఫెస్ట్, V-TAPP ద్వారా విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాలు గణనీయంగా పెంపొందించేలా వీలు కల్పిస్తుందని కొనియా డారు. గౌరవ అతిథి విఠల్ మద్యాల్కర్ (డైరెక్టర్ IBM ఇన్నోవేషన్ సెంటర్ ఫర్ ఎడ్యుకేషన్) మాట్లాడుతూ, నేటి వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక ప్రపంచంలో, మారుతున్న సాంకేతికత విజ్ఞానాన్ని సంపాదించటం విద్యార్థులకు అత్యవస రంగా మారింది. సాంకేతికతలో నూతన ఆవిష్క రణలు వేగంగా చెయ్యవచ్చు. విద్యార్థులు ప్రపంచ సవాళ్లను పరిష్కరించడానికి, సృజనాత్మకత మరియు ఆవిష్కరణలను పెంపొందించడానికి సాంకేతిక విజ్ఞానం ఎంతో అవసర మని తెలియ చేసారు. విఐటి - ఏపి విశ్వవి ద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్.వి కోటా రెడ్డి మాట్లాడుతూ వి - టాప్ (V-TAPP2024) అనేది సాంకేతికత మరియు సృజనాత్మకతకు సంబంధించిన వేడుక, ఇది విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి ఎంతగానో ఉప యోగపడు తుందని అన్నారు. టెక్ ఫెస్ట్ వివిధ కళాశాలలు, విశ్వవిద్యాలయాలు మరియు సంస్థల నుండి విద్యార్థులు పోటీపడటానికి, వారి సాంకేతిక పరిధులను విస్తరించడానికి ఒక శక్తివంతమైన వేదికగా నిలుస్తుందని తెలియచేసారు. "జ్ఞానాన్ని వర్తింపజేయండి, జీవితాన్ని మెరుగుపరచండి" అనే స్ఫూర్తిదాయక నినాదంతో విద్యార్థులు వారి సాంకేతిక నైపుణ్యం మరియు సృజనాత్మకతను ప్రదర్శించడానికి అసమానమైన అవకాశాలను అందించడానికి ఈ టెక్ ఫెస్ట్ రూపొందిం చబడింది తెలియ చేసారు. విఐటి - ఏపి విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ జగదీష్ చంద్ర ముదిగంటి మాట్లాడుతూ, ఫెస్ట్ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, ఈ టెక్ ఫస్ట్ కేవలం పోటీ మాత్రమే కాదు, విద్యార్థులు నేర్చుకోవడానికి, ఎదగడానికి మరియు నిరంతరం అభివృద్ధి చెందుతున్న సాంకేతిక ప్రపంచం నుండి ప్రేరణ పొందేందుకు ఇది ఒక సహకార అందించే వేదిక అని తెలియచేసారు. V-TAPP'2024 టెక్ ఫెస్ట్ లో యొక్క 2 రోజులు జరిగే టెక్ ఈవెంట్‌ల వివరాలు : రోబో రేస్, షార్క్ ట్యాంక్, ఫైట్ రోబోట్స్, రోబో సాకర్, లేజర్ ఒప్స్, ఫ్రేమ్ ఎక్స్ వెబ్ హ్యాక్, కోడ్ అస్త్ర, వలోర్యాన్ట్, లేసర్ షో, ఫిఫా ఎక్స్ జంప్ ఫోర్స్, ఐపిఎల్ డేటాథన్, వి ఆర్ క్రికెట్ మొదలైనవిఈ టెక్ ఫస్ట్ ప్రారంభ క్రార్యక్రమంలో డాఎం శిబి చక్రవర్తి సేతురామన్ (కన్వీనర్ వి-టాప్ 2024 టెక్ ఫెస్ట్) డాఎం హరికిషన్ కొండ వీటి, డా.సుధా ఎల్లిసన్ మాతే (కో-కన్వీనర్లు,వి-టాప్ 2024 టెక్ ఫెస్ట్) డా.ఖదీర్ పాషా (డిప్యూటీ డైరెక్టర్ -స్టూడెంట్ వెల్ఫేర్), విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కవితల పోటీలలో పాల్గొన్న ప్రజ్ఞాచారి



తెనాలిరూరల్, మేజర్ న్యూస్: అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ సందర్భంగా బాపట్ల రచయితల సంఘం,భావపురి రచయితల సంఘం సంయుక్తంగా రాష్ట్రస్థాయి కవితల పోటీలు నిర్వహించారు. బాపట్ల విజయలక్ష్మి పురం రోటరీ కళ్యాణమండపం నందు నిర్వహించిన రాష్ట్రస్థాయి కవితల పోటీలలో తెనాలి మండలం కొలకలూరు గ్రామానికి చెందిన నూతక్కి పూర్ణాచారి పాల్గొని తన ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి కవితల పోటీలలో విజేతగా నిలిచారు. రాష్ట్రస్థాయి కవితల పోటీ విజేత అయిన ప్రజ్ఞాచారిని నిర్వాహకులు శ్రీ తిమ్మన శ్యామ్ సుందర్,నందిరాజ్ విజయ్ కుమార్, డా.జగదీష్, శ్రీధర్ పూర్ణప్రజ్ఞాచారిని జ్ఞాపిక,దుశ్శా లువాతో ఘనంగా సత్కరించారు.

# గుర్తు తెలియని మహిళ మృతి



గుంటూరు క్రైం మేజర్ న్యూస్: గుంటూరు లాలాపేట పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని మహిళ (30) మృతిపై గురువారం పోలీసులు కేసు నమోదు చేశారు. జనవరి 4న ఏటుకూరు రోడ్డు ఇండియన్ పెట్రోల్ బంకు వద్ద ఈమె మురుగు కాలువలో పడి ఉండగా, 108 అంబులెన్స్ ద్వారా GGH తరలించగా, చికిత్స పొందుతూ ఈరోజు మృతి చెందినది. మృతదేహాన్ని జీజీహెచ్ మార్చురీకి రూమ్ నందు భద్రపరిచినట్లు, ఆచూకీ తెలిసినవారు సీఐ ఫోన్ నెంబర్ 86888 31311 కు సంప్రదించాలని కోరారు.

# ప్రార్థించే పెదవుల కన్నా - సాయం చేసే చేతులు మిన్న



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : పేదరికం చదువుకు ఆటంకం కారాదన్న ఆశయంతో... అందరికీ ఉచితంగా విద్యను అందుబాటులోకి తేవాలన్న ఆలోచనతో... ప్రభుత్వ విప్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి ఏర్పాటు చేసిన సంస్థ స్ఫూర్తి ఫౌండేషన్. సామాన్య రైతు కుటుంబంలో పుట్టి విద్యను అభ్యశించేందుకు అనేక వ్యయప్రయాసలకు గురైన తనలా మరే ఇతర పేద విద్యార్థులు కష్టపడకుండా ఇష్టపడి చదువుకోవాలన్న లేళ్ళ అప్పిరెడ్డి ఆశ - ఆకాంక్ష నుంచి స్ఫూర్తి ఫౌండేషన్ ఆవిర్భవించింది. స్ఫూర్తి ఫౌండేషన్ ద్వారా అనుభవజ్ఞులైన అధ్యాపకులతో ప్రతి సంవత్సరం కుల మతాలకు అతీతంగా వేలాది మంది విద్యార్థులకు అనేక పోటీ, ప్రవేశ పరీక్షలలో ఉచితంగా శిక్షణ ఇప్పించడంతో పాటు అందుకు సంబంధించిన మెటీరియల్‌ను సైతం ఉచితంగా అందజేస్తూ సామాన్య కుటుంబాలకు చెందిన విద్యార్థులకు లేళ్ళ అప్పిరెడ్డి ఊతంగా నిలుస్తున్నారు. ప్రధానంగా ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఆంగ్ల భాషా ప్రావీణ్యతకు ఉన్న ప్రాధాన్యతను గుర్తించి ఏటా ఉచితంగా స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులను సైతం నిర్వహిస్తూ విద్యార్థుల ఉన్నతికి ఆయన చక్కని బాటలు వేస్తున్నారు. తద్వారా విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యశించి దేశ విదేశాలలో విశేషంగా రాణించేందుకు లేళ్ళ అప్పిరెడ్డి చేయూతను అందిస్తున్నారు అందులో భాగంగా గురువారం ఓ బీటెక్ విద్యార్థినికి ల్యాప్‌టాప్ కొనుగోలు నిమిత్తం స్ఫూర్తి ఫౌండేషన్ తరుపున 20వేల రూపాయలు ఆర్థిక సాయంగా లేళ్ళ అప్పిరెడ్డి అందించారు. బృందావన్ గార్డెన్స్‌లోని క్యాంపు కార్యాలయంలో గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సంబంధించిన వివరాలు ఈ కింది విధంగా ఉన్నాయి. పాతగుంటూరులోని ఒక నిరుపేద కుటుంబానికి చెందిన దేవులపల్లి లాస్య కంచిలోని శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి విశ్వ మహా విద్యాలయంలో బీటెక్ ఫస్టియర్ చదువుతుంది. అయితే ఆమె తన కుటుంబ ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో విద్యలో నైపుణ్యతకు అవసర మైన ల్యాప్‌టాప్ కొనుగోలు చేయలేక ఇబ్బంది పడుతుంది. విషయం తెలుసుకు న్న స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి, గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్ చొరవ తీసుకుని ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి చేతుల మీదుగా ల్యాప్‌టాప్ కొను గోలుకు అవసరమైన 20వేల రూపాయల నగదును ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, ప్రార్థించే పెదవుల కన్నా... సాయం చేసే చేతులు మిన్న అని వ్యాఖ్యానించారు. కేవలం పేదరికం కారణంగా ఎవరూ నిరక్షరాస్యులుగా మిగిలిపోకూ డదన్న ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఆశయం, స్ఫూర్తి సంకల్పం రెండూ ఒకటేనని స్పష్టం చేశారు.

# గుంటూరు నగర అభివృద్ధికి దోహదపడే బడ్జెట్



గుంటూరు జిల్లా నేటి దినప్ర్రతిక సూర్య బ్యూరో : 2024-25 సంవత్సరానికి సంబందిం చి నగర పాలక సంస్థ తయారు చేసిన బడ్జెట్ గుంటూరు నగ రాభివృద్ధికి ఎంతగానో దోహద పడుతుందని నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు తెలిపారు. గుంటూరు నగర పాలక సంస్థ 2024-25 సంవ త్సరానికి సంబంధించిన వార్షిక బడ్జెట్ పై మేయర్ అధ్యక్షతన, ఆయన ఛాంబర్ నందు నగర పాలక సంస్థ వివిధ విభాగాధిపతులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, నగర పాలక సంస్థ ఆదాయ వ్యాయాలు మరియు బడ్జెట్ అంచనాల పై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, రాష్ట్రముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా గుంటూరు నగరంలో ప్రతి ప్రాంతం సమగ్రంగా అభివృద్ధి చెందేలా,ప్రతి ఒక్కరికి స్వచ్ఛమైన త్రాగునీరు, పరిశుభ్రమైన ఆహ్లాదకరమైన వాతావరణం అందించేలా కృషి చేస్తామని, గుంటూరు నగరాభివృద్దే ధ్యేయంగా 2024-25 సంవత్సరానికి సంబంధించిన నగర పాలక సంస్థ వార్షిక బడ్జెట్ ను రూపొందించడం జరిగిందని తెలియచేశారు. గుంటూరు నగర పాలక సంస్థ ఆదాయం పెంపుదలకు, కొత్త ఆదాయ మార్గాల అన్వేషణకు ప్రత్యేక చర్యలు తీసుకుం టున్నామని, నగర పాలక సంస్థకు వచ్చే ఆదాయంలో అధిక భాగం ఆస్తి పన్ను వసూళ్ల ద్వారా వస్తుందని తెలియచేశారు. 2024-25 సంవత్సరానికి రూపొందిస్తున్న బడ్జెట్ నగరాభివృద్ధికి దోహదపడేలా రూపొందించుట జరిగిందని, నగర పాలక సంస్థకు వచ్చే ఆదాయాలు, చేసే వ్యయాలతో వాస్తవిక అంచనాలతో అభివృద్దే ప్రధాన అజెండాగా బడ్జెట్ ఉంటుందని తెలియచేశారు. బడ్జెట్లో త్రాగునీరు, పారిశుధ్యంతో పాటు నగరంలో పచ్చద నం పెంపుకు,రోడ్ల విస్తరణకు అధిక ప్రాధాన్యత ఇవ్వటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి కమిషనర్లు సి.హెచ్ శ్రీనివాసరావు, టి.వెంకట కృష్ణయ్య,ఈ.ఓ.ఎ నాగేంద్ర కుమార్, ఈ.ఈ సురేందర్ రెడ్డి, సి.పి ప్రదీప్ కుమార్, యం.హెచ్.ఓ మధుసూదనరావు, వివిధ విభాగా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ ఘనంగా వర్ధంతి కార్యక్రమం



పొన్నూరు మేజర్ న్యూస్ : భారతరత్న భారతదేశ ప్రధమ విద్యా శాఖ మంత్రి డాక్టర్ మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ వర్ధంతి కార్యక్రమము గురువారం పొన్నూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ ఈ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. స్వాతంత్ర పోరాటంలో ప్రముఖ పాత్ర వహించడం జరిగిందన్నారు. దేశంలో విద్యాభివృద్ధికి విశేష కృషి చేయడం జరిగిందన్నారు. 14 సంవత్సరాల లోపు బాల బాలికలకు నిర్బంధ విద్య ఆవశ్యకతను అవసరాన్ని గుర్తించిన నాయకుడు మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ అన్నారు . బాలికలకు నాణ్యమైన విద్య ఆవశ్యకతను గుర్తించిన నేత ఆజాద్ అన్నారు. ఈయనకు అబ్దుల్ కలాం అనే బిరుదు ఈ దేశం ఆయనకు ఇచ్చి గౌరవించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ అహ్మద్ ఖాన్, మండల పార్టీ అధ్యక్షులు బండ్లమూడి బాబురావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల సాంబశివరావు, ఎలక్షన్ మేనేజ్మెంట్ ఫ్లోర్ లీడర్ మాదాల వెంకటేశ్వరరావు, జిల్లా రైతు విభాగ కార్యదర్శి బొర్రు రామారావు, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు పటాన్ ఫైరోజ్ ఖాన్, తానికొండ లక్ష్మీనారాయణ, పఠాన్ ఫైజుల్లా ఖాన్ (పండు), షేక్ బాజీ సాహెబ్, లాడెన్, కరిముల్లా బాజీ, సుభాని, పురం భానుమూర్తి, జానీ బేగ్, దాసరి విజయ్, ఇస్మాయిల్, అబ్దుల్లా, సమీర్ లు పాల్గొని నివాళులు అర్పించడం జరిగింది.

# వివిఐటి డ్రైవర్ కు ఉత్తమ అవార్డు



పెదకాకాని మేజర్ న్యూస్ : 35వ రోడ్డ భద్రతా మాసోత్సవాలు కార్యక్రమం ముగింపు వేడులకల నందు వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి కళాశాలకు చెందిన డ్రైవర్ మాడా శ్రీనివాసరావుకు ఉత్తమ డ్రైవర్ పురస్కారాన్ని గుంటూరు రవాణా శాఖ అధికారుల నుండి అందుకున్నారు. గత 16 సంవత్సరాలుగా వివిఐటి కళాశాల బస్సు డ్రైవర్ గా పనిచేస్తున్న శ్రీనివాసరావు అప్రమత్తంగా ఉంటూ విద్యార్థులను సురక్షితంగా ఇంటికి చేరవేసినందుకు గాను నేషనల్ హైవేస్ అథారిటీ పీడి పార్వతీశం, రవాణాశాఖ ప్రాంతీయ సంయుక్త కమీషనర్ కృష్ణవేణి, గుంటూరు రవాణా శాఖ ఉపకమీషనర్ షేక్ కరీం చేతులు మీదుగా ఈ పురస్కారం అందుకున్నారు. అనంతరం శ్రీనివాసరావును కళాశాల చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ ప్రిన్సిపల్ డా.ఎఐ వై. మల్లికార్జున రెడ్డి, ట్రాన్స్పోర్ట్ కన్వినర్ పి.వి సురేందర్ మోహన్, ట్రాన్స్పోర్ట్ సిబ్బంది అభినందించారు.

# పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించరాదు



పెదకాకాని మేజర్ న్యూస్ : దగా డీఎస్సీ వద్దు మెగా డీఎస్సీ కావాలని 30 వేల పోస్టులు భర్తీ చేయకుండా కేవలం ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని 6,100 పోస్టులను రిలీజ్ చేస్తున్న జగన్మోహన్ రెడ్డి నియంత పాలనకు నిరసన తెలియజేస్తూ చలో సెక్రటేరియట్ కి పిలుపునిచ్చిన ఏపీపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆదేశ అనుసారం సిద్ధమైన పెదకాకాని మండల కాంగ్రెస్ కార్యకర్తల్నిఇది పెదకాకాని పోలీసులు బుధవారం రాత్రి 9 గంటల సమయంలో నోటీసిస్తామని స్టేషన్కు తీసుకొచ్చి ఒక రాత్రి ఒక పగలంతా స్టేషన్లోనే నిర్బంధించడం సరికాదని పోలీసులు ప్రభుత్వానికి వత్తాసు పలకడం సరైనది కాదని ప్రజాస్వామ్యంలో ప్రజలకు ప్రభుత్వ విధానాలపై నిరసన తెలియజేసే హక్కు ఉందని పోలీసులు గమనించాలని మండల అధ్యక్షులు కంతేటి యలమందరావు పేర్కొన్నారు కార్యక్రమంలో మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ మీరావలి . కొచ్చర్ల సుగంధరావ్ బొందలపాటి పెద్ద రంగయ్య. బత్తుల దాసు. షేక్ అక్రమ్. బట్టు మనోజ్. బంగారు వర కుమార్. మొహిద్దీన్ భాష. అగతవరపాడు మాజీ సర్పంచ్ చిన్న పోల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న డా. పెమ్మసాని



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : పూర్ణకుంభంతో ఆహ్వానించిన వేద పండితులు. గుంటూరులోని పలు దేవాలయాలను టిడిపి నాయకులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గురువారం దర్శించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు రూరల్ టిడిపి ఇన్చార్జ్ బోర్ల రామాంజనేయులు కూడా పాల్గొన్నారు. స్థానిక గోరంట్లలో బ్రహ్మోత్సవాలు జరుగుతున్న శ్రీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని అలాగే 47వ ఏడవ డివిజన్లోని షిరిడి సాయి, జ్ఞాన సరస్వతి దేవి దేవాలయాలను కూడా ఆయన దర్శించారు. సదరు దేవాలయాల్లో పూర్ణ కుంభంతో వేద పండితులు మంత్రోచ్ఛారణల నడుమ పెమ్మసానిని ఆహ్వానించారు. ఆయా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ కమిటీ సభ్యులతో మాట్లాడిన పెమ్మసాని దేవాలయాల ప్రాసిస్థమ్, విశేషాలను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జరుగుతోన్న అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు దగ్గరుండి భోజనాలు వడ్డించారు. ఈ సందర్భంగా క్యూ లో వెళ్లే భక్తులు 'లక్షకు పైగా మెజారిటీతో గెలుస్తారు సార్..' అంటూ ఆశీర్వదిస్తూ ముందుకు సాగారు.

# 28 లోగా నగరంలో ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ పూర్తి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : జగనన్న లేఔట్లలలో ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్లను ఈ నెల 23వ తేదీలోపు నూరు శాతం పూర్తి చేయాలని నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు నోడల్ అధికారులను ఆదేశించారు. గురువారం నగర పాలక సంస్థ నోడల్ అధికారులతో నగర పాలక సంస్థ లోని కాన్ఫరెన్స్ హాల్ నందు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఇళ్ల పట్టాలను వేగవంతంగా రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ నందు తొలుతగా నోడల్ ఆఫీసర్ల వారీగా, సచివాలయాల వారీగా ఎన్ని రిజిస్ట్రేషన్లు పెండింగ్ ఉన్నది అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి గారు రాష్ట్రంలో సొంత గృహాలు లేని ప్రతి ఒక్కరికి సొంత ఇంటి కల నెరవేర్చడానికి జగనన్న కాలనీలను ఏర్పాటు చేసి రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 30 లక్షలకు పైగా ఇంటి పట్టాలను అందజేసి, గృహాలు నిర్మిస్తున్నారన్నారు. అలాగే సదరు ఇళ్ళ పట్టాలను రిజిస్ట్రేషన్లు కూడా చేస్తు న్నారని తెలియచేశారు. గుంటూరు నగరంలో సుమారు 66 వేల ఇళ్ళ పట్టాలను లబ్దిదారులకు అందజేయుట జరిగిందని, వాటిలో ఇప్పటికే చాలావరకు రిజిస్ట్రేషన్ కూడా అయ్యాయని, మిగిలిన వాటికి కూడా త్వరితగతిన రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రిజిస్ట్రేషన్లను ఈ నెల ఫిబ్రవరి 23 వ తేదీలోపు చేయాలని ప్రభుత్వం నిర్దేశించిందని, కావున ఎట్టిపరిస్థితుల్లో రేపు సాయంత్రానికి రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలని నోడల్ అధికారులను ఆదేశించారు. సదరు కార్యక్రమంలో యస్.ఈ సుందర రామి రెడ్డి, నోడల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వెల్లలూరు బాలికల కళాశాల నందు ఎంపీసీ గ్రూప్ ఏర్పాటు కోసం ఎమ్మెల్యే కిలారి కు వినతి



పొన్నూరు మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వెల్లలూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ టు లో నూతనంగా ఏర్పాటుచేసిన బాలికల జూనియర్ కళాశాల నందు ఎంపీసీ గ్రూపు ఏర్పాటు చేయాలంటూ స్థానిక ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్యను కళాశాల అధ్యాపకులు ఎం ఎం ఖుద్దూస్ ,గ్రామ సర్పంచ్ ఇక్కుర్తి మల్లికార్జున్ రావులు గురువారం వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చినా ఎమ్మెల్యే కిలారిని కలిసినవారు కళాశాల నందు ఇప్పటికే 30 మంది విద్యార్థులు బైపిసి, సి ఈ సి గ్రూపులలో చదువుతున్నారని విద్యార్థినిల తల్లిదండ్రుల కోరిక మేరకు కళాశాల నందు ఎంపీసీ గ్రూపును ఏర్పాటు చేసేందుకు తమ వంతు కృషి చేయాలని వారు కోరారు. ఆ మేరకు ఎమ్మెల్యే కిలారి కు వినతిపత్రం అందజేయడంతో పాటు ఇంటర్మీడియట్ బోర్డు అధికారులకు సైతం వినతి పత్రాలను అందజేసినట్లు వారు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఎంతో ఆదరణ కలిగినా ఎంపీసీ గ్రూపును వెల్లలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ టు నందు ఏర్పాటుచేసిన బాలికల జూనియర్ కళాశాల నందు ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థినిలు వారి తల్లిదండ్రుల కల సాకారం అవుతుందని వారు పేర్కొన్నారు.

# పరిశుభ్రత పాటించని పానీ పూరి బండ్లపై చర్యలు - కమిషనర్ కీర్తి చేకూరి



గుంటూరు, మేజర్ న్యూస్ : ప్రజారోగ్యానికి భంగం కల్గించేలా ఉన్న, పరిశుభ్రత పాటించని పానీపూరి బండ్ల నిర్వహకులపై చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. నగర కమిషనర్ ఆదేశాల మేరకు గురువారం ప్రజారోగ్య అధికారులు నగరంలోని పలు ప్రాంతాల్లో ఉన్న పానీపూరి బండ్ల నిర్వహకులకు నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో పలు ప్రాంతాల్లో పానీపూరి బండ్లు కాల్వల పక్కన, అపరిశుభ్ర వాతావరణంలో విక్రయాలు చేస్తున్నారని, నగరంలో ప్రస్తుతం అనారోగ్యాలకు రోడ్ల పక్క పానిపూరి బండ్లు, అరక్షిత ప్రాంతాల్లో విక్రయిస్తున్న తినుబండారాలు కూడా కారణం కావచ్చని, అటువంటి వాటిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని రీజినల్ ల్యాబ్ జీఎంసికి సూచించిందని తెలిపారు. ప్రజారోగ్యానికి భంగం కల్గించేలా రోడ్ల పక్కన, కాల్వల పక్కన అపరిశుభ్ర వాతావరణంలో నిర్వహిస్తున్న పానీపూరి బండ్ల నిర్వహకులకు తొలి విడతగా నోటీసులు జారీ చేశామని, త్వరలో స్పెషల్ యాక్షన్ ప్లాన్ ద్వారా అనారోగ్యకర వాతావరణంలో ఉండే పానీపూరి బండ్లను తొలగిస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికే నగరంలో ప్రమాణాలు పాటించకుండా నీటి విక్రయాలు చేస్తున్న 6 మినరల్ వాటర్ ప్లాంట్ లను సీజ్ చేశామని, మరో 56 ప్లాంట్ లకు నోటీసులు జారీ చేశామని తెలిపారు. నగర ప్రజలు కూడా తాము కొనుగోలు చేసే త్రాగునీటిని నిర్దేశిత ప్రమాణాలు పాటించే ప్లాంట్ ల్లోనే కొనుగోలు చేయాలని, రోడ్ల పక్కన దుమ్ము ధూళి పడుతూ, కాల్వల పక్కన విక్రయించే పానిపూరిలను కూడా కొనుగోలు చేయవద్దని, లేకుంటే అనారోగ్య సమస్యలను కొనుక్కున్నట్లే అని సూచించారు.

# వెల్లలూరు కళ్యాణ మండపానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కిలారి



పొన్నూరు మేజర్ న్యూస్ బీ మండల పరిధిలోని వెల్లలూరు గ్రామం లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న శ్రీ షిరిడి సాయి కళ్యాణ మండపమునకు గురువారం జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో శాసనమండలి చీఫ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు తో కలిసి పాల్గొన్న శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య పాల్గొన్నారు వెల్లలూరు, మంచాల రెండు గ్రామాలకు కళ్యాణమండపం లేని కారణంగా ఈ రెండు గ్రామాలకి ఒక కళ్యాణ మండపం ఉంటే బాగుంటుందని, అది మన ప్రభుత్వంలో ఏర్పాటు చేయాలని తలచిన వెంటనే అది ఈరోజు అది నెరవేరింది. ఈ సందర్భంగా కిలారి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా కలగా మిగిలిన వెలలూరు గ్రామ కళ్యాణ మండపం కల నెరవేరిందని ఆయన పేర్కొన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా సమానంగా ముందుకు సాగుతున్నాయన్నారు .2019 ఎన్నికల్లో ధూళిపాళ్ల నరేంద్ర ఓడిపోయినప్పుడు నరేంద్ర ఓడిపోయినందుకు బాధ లేదు కాపు మీద ఓడిపోయినందుకు చాలా బాధగా ఉందని కాపుల్ని అవమానపరిచినందుకు నాకు చాలా బాధేసిందని కిలారి పేర్కొన్నారు. అంటే అదే కాపులు గెలవడానికి కావాలి, వాళ్లు నాయకులుగా పనికి రారా అని నేను చాలా బాధపడ్డాన నని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా కాపులు ఈ విషయాన్ని గుర్తు పెట్టుకుని అందరు ఐక్యత కలిగి ఉంటే బాగుంటుందని, కాపు ఐక్యత గురించి తెలియజేశారు. పొన్నూరు నియోజకవర్గ గ్రామాలలో గ్రూపు తగాదాలు పెట్టి, కేసులు పెట్టి, గొడవలను ప్రోత్సహించి, ఇబ్బందులు పెట్టింది గత టిడిపి ప్రభుత్వం. అని ఆయన గుర్తు చేశారు. మన ప్రభుత్వంలో అలాంటివి నేను ప్రోత్సహించలేదు, అలాంటి కార్యక్రమాలు నిర్వహించలేదు.. ఈ ప్రభుత్వంలో పేదలకు బడుగుబలహీన వర్గాలకు మంచి జరిగిందన్నారు. నేను కూడా నా దగ్గర వచ్చిన వారిని పార్టీ చుడలా..కులం చూడాలా...వర్గం చూడాలా.. అందరికీ సహాయం చేశా నన్నారు.ఈ కార్యక్రమంలో పొన్నూరు మరియు చేబ్రోలు మండలాల కాపు నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ చేయాలి

గుంటూరు, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుంటూరు జిల్లా కార్యాలయం వద్ద వివిధ శాఖల కాంట్రాక్టు ఉద్యోగులతో గురువారం సాయంత్రం ధర్నా నిర్వహించారు.. ఈ ధర్నాను ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు చాంద్ బాష మాట్లాడుతూ ముఖ్యమంత్రి పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు కాంట్రాక్టు ఉద్యోగులందరికీ ఎటువంటి షరతులు లేకుండా క్రమబద్ధీకరించాలని, కోరారు. అలాగే అన్ని శాఖల్లో ఉన్న కాంట్రాక్టు ఉద్యోగులను గత దశాబ్దం కాలంగా జిల్లా టీబీ సొసైటీ నందు పనిచేస్తున్న ఉద్యోగులను , సొసైటీలలో పనిచేస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయులను కూడా తక్షణమే రెగ్యులర్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. అలాగే వైద్య ఆరోగ్యశాఖలో గత మూడు దశాబ్దాలుగా పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు క్రమబద్ధీకరణ అనే అంశం అందని ద్రాక్షగా మారిందని చెప్పారు. గురుకుల పాఠశాలలో గత రెండు దశాబ్దాలుగా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 790 మంది కాంట్రాక్టు ఉద్యోగ ఉపాధ్యాయులను కూడా ప్రభుత్వం క్రమబద్ధీకరణ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.



కాంట్రాక్టు ఉద్యోగులకు, ప్రభుత్వ ఉద్యోగులందరికీ ఒకటో తారీకు జీతాలు చెల్లించే విధంగా చట్టం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కాంట్రాక్టు ఉద్యోగులకు గత రెండు నెలలుగా జీతాలు పదో తేది తర్వాత అందుతున్నాయని తెలిపారు. ఇకనుంచైనా ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులందరికీ జీతభత్యాలు ఒకటో తారీకున చెల్లించే విధంగా కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గురుకుల పాఠశాలల్లో చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగ ఉపాధ్యాయులకు ఈరోజు వరకు జనవరి జీతాలు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రభుత్వం దృష్టిసారించి కాంట్రాక్టు ఉద్యోగుల పట్ల క్రమబ ద్ధీకరణ అంశాన్ని వేగవంతం చేయాలని, అందరికీ ఒకటో తారీకు జీతాలు ఇచ్చే విధంగా కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరా రు. మరికొద్ది రోజుల్లో ఎన్నికల కోడ్ వస్తు న్నందున కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీ కరణ ప్రక్రియను వేగవంతం చేసి ఉద్యోగుల సంక్షేమం చూడాల్సినటువంటి బాధ్యత ప్రభుత్వంపై ఉందని అభిప్రాయ పడ్డారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా అధ్యక్షులు చాంద్ బాషా , కాంట్రాక్టు ఉద్యోగ సంఘ నాయకులు విశ్వనాథ్, రాంబాబు, రవి కుమార్, ముత్యాల రావు, బషీర్ అహ్మద్, రాజశేఖర్, జిల్లా కార్యదర్శి కెవిఎస్ శివారెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ కరీముల్లా షాఖాదరి, నగర శాఖ అధ్యక్షులు నాగేశ్వరరావు, కోశాధికారి భరత్ కుమార్, గ్రామ వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మణికంఠ, జాయింట్ సెక్రెటరీ మధుసూదన్ రావు,మహిళా విభాగం సభ్యులు రోజా, రమణి, అనిత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# సర్వే నంబర్ల స్థానంలో ఎల్‌పీఎం నంబర్లు

**వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో కొత్తగా ప్రవేశపెట్టిన భూముల రీ సర్వేలో ఇప్పుడున్న సర్వే నెంబర్ కు బదులు కొత్తగా ఎల్ సి ఎం నెంబర్లను కేటాయించాలని నిర్ణయించింది. దీనివల్ల రైతులకు ప్రయోజనం చేకూరుతుంది. ఇప్పటివరకు పలు చోట్ల జరుగుతున్న దొంగ రిజిస్ట్రేషన్లకు పడుతుంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుంది. ఇప్పటివరకు ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా రీ సర్వే పూర్తి అయిన గ్రామాల్లోని భూములకు కొత్త రికార్డు తయారుచేసి ఎల్ సి ఎం నెంబర్లు కేటాయిస్తోంది. ఇకనుంచి సర్వే నెంబర్లు స్థానంలో ఈ నెంబర్ల నుంచే రిజిస్ట్రేషన్ జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ప్రతి రైతు భూమికి ఒక ఎల్ సి ఎం నెంబర్ తో పాటు ఐడి, యూనిక్ నెంబర్ ను కూడా కేటాయిస్తోందని తెలుస్తోంది. దీనివల్ల ప్రతి భూకమతం ఎవరి ఆధీనంలో ఉందో కూడా తెలుస్తుంది. ఇక దొంగ రిజిస్ట్రేషన్లు జరగవు.. భూమి కొలతల్లో కూడా పారదర్శకత ఉంటుంది..**

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : వైసిపిప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీ సర్వేతో రాష్ట్రంలోని భూమి రికార్డుల స్వరూపం పూర్తిగా మారిపోనుంది. ప్రస్తుతం ఉన్న సర్వే నంబర్లు కనుమరుగై, వాటి స్థానంలో ల్యాండ్ పార్సిల్ మ్యాప్ (ఎల్‌పీఎ) నంబర్లు రానున్నాయి. ఇప్పటికే సర్వే పూర్తయిన కొన్ని గ్రామాల్లో ఎల్‌పీఎం నంబర్లతోనే కార్యకలాపాలు జరుగుతున్నాయి. భూముల రిజిస్ట్రేషన్లు కూడా కొత్త నంబర్లతోనే జరగనున్నాయని అధికారులు చెబుతున్నారు. బ్రిటిష్ కాలంలో భూములను సర్వే చేసి ఇచ్చిన నంబర్లే ఇప్పటికీ రికార్డుల్లో ఉన్నాయి. ప్రస్తుతం ఒక సర్వే నంబరులో 2 నుంచి 10 అంతకంటే ఎక్కువ మంది భూయజమానులు ఉన్నారు. దీంతో భూములు విడిపోయినప్పుడల్లా ఆ భూములను సబ్ డివిజన్ చేసి వేరే నెంబర్ కేటాయించాల్సి ఇది రెవెన్యూ అధికారులకు, రిజిస్ట్రర్లకు ఇబ్బందికరంగా మారింది.ఒక సర్వే నంబరులో 30 ఎకరాల భూమి ఉంటే అందులో 15, – 20 మంది పేర్లు కూడా ఉన్నాయి. దీనివల్ల లెక్కలేనన్ని భూ సమస్యలు, వివాదాలు ఏర్పడ్డాయి. భూముల రీ సర్వే ద్వారా వైఎస్ జగన్ ప్రభుత్వం దీనికి పరిష్కారం చూపించింది. ప్రతి భూ కమతానికి ఎల్‌పీఎం నంబరు, ప్రతి యజమానికి ఆధార్ తరహాలో ఒక ఐడీ నంబరు ఇస్తోంది. ఈ విధానం వల్ల ఉమ్మడి గుంటూరు జిల్లాలో దాదాపు 10 లక్షల సర్వే నంబర్లు, ఉమ్మడి జిల్లాలో దాదాపు 1100 రెవెన్యూ గ్రామాలు, వాటి పరిధిలో 2 లక్షల మంది పట్టాదారులు (భూ యజమానులు) ఉన్నారు. ఈ పట్టాదారులకు చెందిన సుమారు 18 లక్షల ఎకరాల భూమి 15 లక్షల సర్వే నంబర్లుగా రికార్డుల్లో విభజించి ఉంది. రీ సర్వేలో ఈ మొత్తం విస్తీర్ణాన్ని డ్రోన్, ఏరియల్ సర్వే, అవి చేయలేని చోట డీజీపీఎస్ సర్వే ద్వారా కొలుస్తున్నారు. కొలిచిన తర్వాత ప్రతి ల్యాండ్ పార్సిల్‌కు ఎల్‌పీఎం నంబరు, ఆధార్ మాదిరిగానే భూదార్ పేరుతో విశిష్ట గుర్తింపు సంఖ్య, జియో కోఆర్డినేట్స్‌ను ప్రభుత్వం కేటాయిస్తోంది. సర్వే అనంతరం ప్రతి రైతుకి ప్రభుత్వం ఇచ్చే భూ హక్కుపత్రంలో ఆ వివరాలు నమోదు చేస్తున్నారు. ఇందులోనే యూనిక్ ఐడెంటిఫికేషన్ నంబర్, యజమాని ఫొటో, క్యూఆర్ కోడ్ ఉంటాయి. క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే ఆ రైతుకు సంబంధించిన భూమి కొలతలు, భూ విస్తీర్ణం వంటి వివరాలన్నీ కనపడతాయి. ఈ ఎల్టీపీఎం నంబర్ల ప్రకారమే క్రయ విక్రయ రిజిస్ట్రేషన్లు, రెవెన్యూ రికార్డుల్లో అప్‌డేట్లు జరుగుతాయి. దీనివల్ల మోసపూరిత రిజిస్ట్రేషన్లకు, రికార్డుల ట్యాంపరింగ్‌కు అవకాశం ఉండదు.

**వెబ్‌ల్యాండ్–2లో ఎల్‌పీఎం నంబర్లు**

రీ సర్వే ద్వారా కొత్తగా తయారు చేస్తున్న డిజిటల్ రెవెన్యూ రికార్డుల్లో ఇకపై ఎల్‌పీఎం నంబర్లే ఉంటాయి. సర్వే పూర్తయిన 2 వేల గ్రామాల్లోని రెవెన్యూ రికార్డులన్నీ ఇప్పటికే ఎల్‌పీఎం నంబర్లతో అప్‌డేట్ చేశారు. ఆ గ్రామాల్లో రిజిస్ట్రేషన్లు వీటి ద్వారానే నిర్వహిస్తున్నారు. రెవెన్యూ శాఖ రీ సర్వే పూర్తయిన గ్రామాల వివరాలతో ఇప్పటికే వెబ్‌ల్యాండ్–2 ఆన్‌లైన్ పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఆ రికార్డుల ద్వారా రిజిస్ట్రేషన్ల శాఖ సాఫ్ట్‌వేర్‌ను అనుసంధానించారు. సర్వే పూర్తయ్యే గ్రామాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తూ ఆ గ్రామాల్లో ఎల్‌పీఎం ఆధారిత రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు. త్వరలో మరో 2 వేల గ్రామాల్లో రీ సర్వే పూర్తవుతోంది. ఆ గ్రామాలను కూడా వెబ్‌ల్యాండ్–2కి మార్చనున్నారు. ఇలా విడతల వారీగా రాష్ట్రమంతా వెబ్‌ల్యాండ్–2కి మారిపోతుంది. భవిష్యత్తులో ఎల్‌పీఎం నంబర్ల ద్వారానే భూముల్ని గుర్తిస్తారు.

# 24 నుంచి శ్రీ శారదా పరమేశ్వరి ఆలయ వార్షికోత్సవాలు

గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక సంపత్ నగర్ శ్రీ శారదా పరమేశ్వరి అమ్మవారి ఆలయ 56వ ప్రతిష్ఠా వార్షికమహోత్సవాలు ఈనెల 24 నుండి 28 వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మాధికారి పోలిశెట్టి శ్రీహరిప్రసాదరావు తెలిపారు. 24న మహాగణపతి హోమం, శతచండీయాగ సంకల్పం, రుద్రాభిషేకం, అమ్మవారికి లక్ష కుంకుమార్చన, 25న అమ్మవారికి విశేష అభిషేకాలు, అర్చనలు 26న లక్ష్మీగణపతి, బాల, పంచదశి, రుద్రాభిషేక, అరుణ పారాయణం, 27న దేవీఖడ్గమాల, కలువ పుష్పాలతో లలితా సహస్రనామ హోమం, అమ్మవారికి పంచామృత, ఫల రసాలతో, మన్యాసపూర్వక రుద్రాభిషేకం, చండీహోమ పూర్ణాహుతి, 29న అమ్మవారి రథోత్సవం, 23 నుండి 27 వరకు ప్రతిరోజు సాయంత్రం 6.30 లకు పురాణం మహేశ్వరశర్మచే వివేక చూడామణిపై ఆధ్యాత్మిక ప్రవచనం ఉంటుందన్నారు.

# పెదకాకాని పోలీస్ స్టేషన్లో ఫోక్సో కేసు నమోదు

పెదకాకాని మేజర్ న్యూస్ : పెదకాకాని మండల పరిధిలోని అగతవరప్పాడు గ్రామపంచాయతీ పరిధిలో గల సుందరయ్య కాలనీలో నివాసముంటున్న ఓ మైనర్ బాలికపై అదే కాలనీకి చెందిన మైనర్ బాలుకుడు అత్యాచారానికి పాల్పడినట్లు అందిన ఫిర్యాదు పై అత్యాచారం ఫోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు దర్యాప్తు అధికారి డిఎస్పి బాలసుందర్రావు తెలిపారు.

# వైసీపీకి బలమైన నియోజకవర్గం తూర్పు



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సంబంధించినంత వరకు రాష్ట్రంలో అత్యంత బలమైన అసెంబ్లీ నియోజకవర్గాల్లో గుంటూరు తూర్పు ఒకటని ప్రభుత్వ విప్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి వ్యాఖ్యానించారు. ఏమాత్రం ఆలోచించాల్సిన అవసరమే లేకుండా గెలిచే నియోజకవర్గాలలో ఇది మొదటి స్థానంలో ఉంటుందని వెల్లడించారు. రానున్న ఎన్నికల్లో గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గంతో పాటు దాని పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాలను క్లీన్ స్వీప్ చేయడం ద్వారా రాష్ట్రంలోని 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పార్టీ అభ్యర్థుల గెలుపుకు నాంది పలకడం ఖాయమని ఆయన ప్రకటించారు. చంద్రమౌళినగర్‌లోని లేళ్ళ అప్పిరెడ్డి నివాసంలో గుంటూరు తూర్పు నియోజకవర్గం పరిధిలోని కార్పొరేటర్లు, డివిజన్ పార్టీ ఇన్‌ఛార్జ్‌ల ఆత్మీయ సమావేశం జరిగింది. బుధవారం జరిగిన ఈ సమావేశానికి నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు అధ్యక్షత వహించారు. ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో రానున్నవి అత్యంత కీలకమైన ఎన్నికలని తెలిపారు. రెండు రాజకీయ పార్టీల మధ్య జరిగే సాధారణ ఎన్నికలు కావన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ చెప్పినట్లు పేదలు, పెత్తందారుల నడుమ జరిగే యుద్ధమని స్పష్టం చేశారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిరాటంకంగా కొనసాగాలంటే మళ్ళీ వైయస్ జగన్‌ను ముఖ్యమంత్రి చేసుకునేందుకు మనమంతా సిద్ధం కావాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన అభిప్రాయపడ్డారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా భుజాన పెట్టుకుని జగన్ ముఖ్యమంత్రి కావడమే ఏకైక లక్ష్యంగా కష్టపడి పనిచేసిన మిమ్మల్ని పార్టీ కూడా గుర్తించి, కార్పొరేటర్లుగా గెలిపించి, గౌరవించిన సందర్భాన్ని లేళ్ళ అప్పిరెడ్డి గుర్తు చేశారు. దీన్ని నిరంతరం గమనంలో ఉంచుకుని రానున్న ఎన్నికల్లో ప్రధానమైన పాత్ర పోషించాలని కోరారు. "అందుకోసం బేషజాలు పక్కనపెట్టండి.. పొరపొచ్చాలు లేకుండా మనస్ఫూర్తిగా నూరి ఫాతిమా గెలుపుకు కృషి చేయండి.. ఫాతిమాను గెలిపించడం అంటే తిరిగి వైయస్ జగన్‌ను ముఖ్యమంత్రి చేసుకోవడమేనన్న సంపూర్ణ విశ్వాసంతో ఒకే మాట – ఒకటే బాటగా ముందుకు సాగండి" అని లేళ్ళ అప్పిరెడ్డి పిలుపునిచ్చారు. గుంటూరు నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు మాట్లాడుతూ, గుంటూరు తూర్పు నియోజకవర్గంలో నూరి ఫాతిమాను గెలిపించుకోవడం ద్వారా హ్యాట్రిక్ కొట్టి ముఖ్యమంత్రి వైయస్ జగన్‌కు కానుకగా అందించాల్సిన బాధ్యత మనందరి పైనా ఉందని పేర్కొన్నారు. అందుకోసం చిన్న చిన్న అభిప్రాయ భేదాలను విడనాడాలన్నారు. తూర్పు నియోజకవర్గంలో గెలుపు రానున్న పాతికేళ్ళ భావితరాల బంగారు భవిష్యత్తుకు పునాదిగా మేయర్ కావటి మనోహర్ నాయుడు అభివర్ణించారు. ఎమ్మెల్యే మహ్మద్ ముస్తఫా మాట్లాడుతూ, క్షేత్ర స్థాయిలో కార్పొరేటర్లు క్రియాశీలకంగా వ్యవహరించాలని కోరారు. నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుని, కలిసికట్టుగా తమ తమ డివిజన్లలోని ప్రజలతో మమేకం కావాలని సూచించారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని.. ఇవి కొనసాగాలంటే మళ్ళీ పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరాన్ని వారికి వివరించి చెప్పడం ద్వారా రానున్న ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గం నుంచి తన కుమార్తె నూరి ఫాతిమాను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. తూర్పు నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త నూరి ఫాతిమా మాట్లాడుతూ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒక కులానికో లేక ఒక మతానికో సంబంధించిన పార్టీ కాదని తెలిపారు. ఇది నిరుపేదల అభివృద్ధి కోసం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆవిర్భవించిన పార్టీ అని స్పష్టం చేశారు. విభేదాలకు తావు లేకుండా ప్రతి ఒక్కరూ తన గెలుపు కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. నిజాయితీగా మన పార్టీ జెండా మోసే ప్రతి ఒక్కరికి భవిష్యత్తులో తప్పకుండా సముచిత స్థానం ఉంటుందని ఆమె వివరించారు. గుంటూరు నగర డిప్యూటీ మేయర్ వనమా బాలవజ్రబాబు మాట్లాడుతూ, గతంలో మనం కష్టపడిన దానికి ప్రతిఫలంగా ప్రస్తుతం కార్పొరేటర్లుగా ఒక ఉన్నతమైన స్థానంలో ఉన్నట్లు చెప్పారు. రానున్న ఎన్నికల్లో నూరి ఫాతిమాను గెలిపించుకోవడం ద్వారా మరింత బలమైన నాయకులుగా ఎదగడానికి ఉన్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమావేశంలో గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, తూర్పు నియోజకవర్గ కార్పొరేటర్లు, డివిజన్ పార్టీ ఇన్‌ఛార్జ్‌లు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : మహిళలు వ్యాపార వేత్తలుగా యెదగాలని సి.ఆర్. మీడియా అకాడమీ సెక్రెటరీ మామిడిపల్లి బాలగంగాధరతిలక్ అన్నారు. గుంటూరు లోని మున్సిపల్ హైస్కూలు ఆవరణలో యేర్పాటైన డ్వాక్రా బజార్ స్టాళ్ళ ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథి గా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డ్వాక్రా మహిళా సంఘాలు పొదుపు కార్యక్రమాలనుంచి ఆర్థిక శక్తి గా రూపొందాలని తిలక్ కోరారు. ఇందుకు యిటువంటి డ్వాక్రాబజారులు యెంతగానో దోహదపడతాయని అన్నారు. వినియోగదారులకు నేరుగా తమ ఉత్పత్తులు అందించడం వీటి ద్వారా వీలవుతుందని యిందువల్ల మహిళా సంఘాలకు, వినియోగదారులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు.. గుంటూరు నగర ప్రజలు, సమీప గ్రామాల ప్రజలు డ్వాక్రాబజారు ను సందర్శించి మహిళా సంఘాల, చేతివృత్తుల సంఘాల ఉత్పత్తులను కొనుగోలుచేసి ప్రోత్సహించాలని తిలక్ విజ్ఞప్తి చేశారు. మరొక ముఖ్య అతిథి గా విచ్చేసిన నాగార్జున యూనివర్సిటీ జర్నలిజం విభాగం అధిపతి డా. జి అనిత డ్వాక్రా స్టాళ్ళను ప్రారంభించారు. ప్రతి స్టాలును సందర్శించి ఆయా ఉత్పత్తులను డా. అనిత పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, డ్వాక్రా మహిళల పొదుపు కార్యక్రమాలు, అనంతర దశలో ఆర్థిక శక్తిగా యెదగడం వంటి అంశాల పై పరిశీలనాత్మక నివేదికలు రూపొందించినట్లు ఆమె తెలిపారు. అవర్ స్టేట్ అవర్ లీడర్ వై.ఎస్.ఆర్ ఇంటలెక్చ్యువల్ ఫోరం ఛైర్మన్ జి. శాంతమూర్తి మాట్లాడుతూ మహిళాసాధికారిత దిశగా ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్ మోహనరెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ తోడ్పాటును అందుకుని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలన్నారు. డ్వాక్రా బజార్ నిర్వాహకులు కోట దేవకీ దేవి, పరుచూరి సాయి, చీమకుర్తి ఉమా మహేశ్వర్రావులు మాట్లాడుతూ వివిధ ప్రాంతాలనుంచి విచ్చేసిన ఉత్పత్తులతో 80 స్టాళ్ళను యేర్పాటు చేసినట్లు తెలిపారు. డ్వాక్రా బజార్ ఫిబ్రవరి 22 నుంచి మార్చి 21 వరకు నెల రోజులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ పాత్రికేయులు నిమ్మరాజు చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి సమస్యని పరిష్కరించండి బాబు... పట్టణ ప్రజలు



పొన్నూరు మేజర్ న్యూస్ : నిడుబ్రోలులోని 8,9,11,12, వ వార్డులకు చెందిన ప్రజలు గత కొన్ని రోజులుగా మంచినీటి సమస్యలు మరియు పారిశుధ్య సమస్యల వల్ల పడుతున్న ఇబ్బందులను పరిష్కరించండి అంటూ గురువారం మున్సిపల్ కమిషనర్ నయీమ్ ను కలిసి వారి సమస్యలను తీర్చాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా వార్డులలో 3 రోజులకోసారి వస్తున్న మంచినీటి సమస్యరోజుకి 1,గంట మాత్రమే మంచినీరు సరఫరా జరుగుతున్నదని వారు వాపోయారు. అవి కూడా నిడుబ్రోలు ప్రజలకు సరిగా అందట్లేదని వారు విన్నవించారు. దోమల వల్ల బాగా ఇబ్బందిగా ఉందని నిడుబ్రోలు పలు వార్డులకు చెందిన మహిళలు సానిటరీ ఇన్స్పెక్టర్ కు వెల్లడించారు. నిడుబ్రోలు ఊరు బయటకు గల డంప్ యార్డ్ లో తగలబెడుతున్న చెత్త దాని నుంచి వచ్చే పొగ ఊరిలోకి రావడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని మరియు 11 వ వార్డు లో గల ఓరుగంటి.కోటయ్య పార్కును పట్టించుకోవట్లేదని నిడుబ్రోలులో పారిశుద్ధ్యం సమస్యలు పరిష్కరించాలంటూ పొన్నూరు మున్సిపల్ కమిషనర్ వినతి పత్రం అందించి సమస్యలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పఠాన్ అహ్మద్ ఖాన్, నిడుబ్రోలు పార్టీ అధ్యక్షులు జాగర్లమూడి సుదీర్ కుమార్, పొన్నగంటి వాసు, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు .

# ఫ్యాన్ రెక్కలు విరిచేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారు - మన్నవ మోహనకృష్ణ



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ రెక్కలు విరిచేయడానికి ప్రజలు కసితో సిద్ధంగా ఉన్నారని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, ఎన్టీఆర్ ట్రస్ట్ డైరెక్టర్ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి నాయకులు మన్నవ మోహనకృష్ణ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎవరిది అభివృద్ధి పాలనో ఎవరిది విధ్వంసక పాలనో ప్రజలకు తెలుసు బూటకపు ప్రసంగాలు కాదు దమ్ముంటే వైసీపీ నాయకులు బహిరంగ చర్చకు రావాలన్నారు. ఎవరి పాలన స్వర్ణ యుగము ఎవరి పాలన రాత్రి యుగమో తేల్చుకుందామని రాష్ట్ర అభివృద్ధి పై చర్చించేందుకు వైసిపి నాయకులకు దమ్ముందా అని మన్నవ మోహనకృష్ణ ప్రశ్నించారు. జగన్ సిద్ధం సభలు పెట్టి అశుద్ధ మాటలు చెబుతున్నాడని2019 లో ప్రజలు ఇచ్చిన ఒక ఛాన్స్ సీఎం జగన్ కు రాజకీయంగా చివరి చాన్స్ అన్నారు. ఓటమి భయంతోనే ముఖ్యమంత్రి జగన్ బదిలీ అంటూ77 మందిని మడతపెట్టారని మిగిలిన వారిని జనం మరో 50 రోజుల్లో మడత పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని మన్నవ మోహనకృష్ణ తెలిపారు.10 రూపాయలు ఇచ్చి100 రూపాయలు దోచుకుంటున్న సీఎం జగన్ సంక్షేమం గురించి చెప్పడం సిగ్గుచేటు అన్నారు. ఏ ఊరు వెళ్లిన ఐదేళ్లలో జగన్ పాలనలో విధ్వంసం కనిపిస్తుందని 100 కోట్లు ఖర్చుపెట్టి సిద్ధం సభలు పెడుతున్నారని మన్నవ మోహనకృష్ణ మండిపడ్డారు. దేశంలో అత్యంత ధనిక ముఖ్యమంత్రిగా మారిన జగన్ పేదల జీవితాల గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో పెత్తందారు జగన్ కు ఐదు కోట్ల ప్రజలకు మధ్య యుద్ధం జరుగుతుందన్నారు. రాయలసీమలోని 52 నియోజకవర్గాలలో ప్రజలను ఇబ్బందులు పెట్టి ఆర్టీసీ బస్సులను స్కూల్ బస్సులను లాక్కొని జనాన్ని బలవంతంగా సభలకు తరలిస్తున్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టులను రివర్స్ చేసి రైతుల సబ్సిడీలను నిలిపివేసిన జగన్ కు రాయలసీమలో సభలు నిర్వహించడానికి అసలు అర్హత లేదని విమర్శించారు.

# ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి వాలంటీర్ - వైసీపీ నేతలు వెల్లడి

గుంటూరు, జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలకి మధ్య మంచి వారధిలా వాలంటీర్లు పనిచేస్తున్నారని పలువురు వైసీపీ నేతలు కితాబిచ్చారు. ప్రజల సంక్షేమమే తమ క్షేమంగా పనిచేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. కల్లోల కోవిడ్ సమయంలో తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి వాలంటీర్లు అందించిన సేవలను స్వయంగా కేంద్ర ప్రభుత్వం కొనియాడిన ఉదంతాన్ని వారు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా గురువారం 32వ డివిజన్ పరిధిలో "వాలంటీర్స్‌కి వందనం" జరిగింది. బ్రాడీపేట 2/11 లోని 127వ నెంబర్ సచివాలయం వద్ద 32వ డివిజన్ కార్పొరేటర్ ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి) ఆధ్వర్యంలో గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బత్తుల దేవానంద్, గీతా మందిరం ఛైర్మన్ వెలుగూరి రత్నప్రసాద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని వాలంటీర్లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజా ప్రయోజనార్ధం ఒక సమోన్నత సంకల్పంతో ముఖ్యమంత్రి వైయస్ జగన్ సృష్టించిన స్వచ్ఛంద సేవకుడే వాలంటీర్ అని పేర్కొన్నారు. సీఎం ఆలోచనలకు అనుగుణంగా ప్రజల ఇంటి వద్దకే వచ్చి నిస్వార్థ్యంగా అన్ని రకాల సేవలను అందుబాటులోకి తెచ్చిన వాలంటీర్లపై పలువురు స్వార్థ రాజకీయ నేతలు నీచమైన వ్యాఖ్యలు చేయడంపై వారు మండిపడ్డారు. నిజానికి వాలంటీర్లు ఈ రాష్ట్రానికి చేసిన, చేస్తున్న సేవలు యావత్ ప్రజానీకానికి తెలుసునని వారు స్పష్టం చేశారు. కొన్ని దుష్ట శక్తులు తమ రాజకీయ లబ్ది కోసం ఆకా శం లాంటి వాలంటీర్ల సేవాభావం పై ఉమ్మే ప్రయత్నం చేసినంత మాత్రాన వారి ఉన్నతత్వం ఇసు మంతైనా తగ్గదన్నారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజల గుండెల్లో వాలంటీర్ల స్థానం ఎప్పటికీ పదిలంగా ఉంటుందని వారు ప్రకటించారు. కార్యక్ర మంలో క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు, మండల అధ్యక్షులు, డివిజన్ పార్టీ ఇన్‌ఛార్జ్‌లు, సచివాల యాల సిబ్బంది, 32వ డివిజన్ వాలంటీర్లు, డివిజన్ పార్టీ నేతలు వలివేటి వెంకటరమణ, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# తొలి అడుగు' ఎంట్రీ బాగుంది - డాక్టర్ పెమ్మసానితో తులసీ రామచంద్ర ప్రభు



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : 'నగరంలో "తొలి అడుగు" ఫ్లెక్సీలు ప్రజాదరణ పొందుతున్నాయి. ఎక్కడ చూసినా ఇప్పుడు అదే చర్చ' అంటూ టిడిపి నాయకులు డా. పెమ్మసాని చంద్రశేఖర్‌తో నగర ప్రముఖ నాయకులు తులసీ రామ్ చంద్ర ప్రభు మాట్లాడారు. గుంటూరు ఈస్ట్, వెస్ట్ లో ఉన్న నగర నాయకులు తులసి రామ్ చంద్రతో పాటు గుంటూరు ఈస్ట్ నియోజ కవర్గ టిడిపి ఇన్చార్జ్ మొహమ్మద్ నసీర్ ను విడివిడిగా వారి వారి నివాసాల్లో పెమ్మసాని మర్యాదపూర్వకంగా గురువారం కలిశారు. ఈ సందర్భంగా టిడిపి ఈస్ట్ ఇంచార్జ్ నజీర్ మాట్లాడుతూ గత 25 ఏళ్లుగా గుంటూరు పార్లమెంటు పరిధిలో డా. పెమ్మ సాని సేవలందిస్తున్నారని, చంద్రబాబుతో ఆయనకున్న సాన్నిహిత్యం కొద్దీ ఆ సేవలు మరింత వేగవంతం చేశారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో అందరం ఏకతాటిపై నడిచి టిడిపి విజయానికి దోహదం చేయాలని నసీర్ కోరారు. పెమ్మసాని రాకను పురస్కరించుకుని నసీర్ ఇంటికి అప్పటికే చేరుకున్న పలువురు టిడిపి డివిజన్, నియోజకవర్గ ముస్లిం నాయకులు కూడా ఆయనతో మాట్లాడేందుకు ఉత్సాహం చూపించారు ప్రజల్లోకి రాకముందే ప్రజా నాయకుడిగా ఎదిగారని, టిడిపి అసెంబ్లీ, పార్లమెంట్ అభ్యర్థులకు తమ పూర్తి మద్దతును ఇస్తామని ఆ నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి కార్పొరేటర్లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# అలరించిన భక్తి సంగీత విభావరి

గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక బృందావన గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై శ్రీరామ పునర్వసు రాగ నీరాజనం, భారతీ సంగీత నిలయం సంయుక్త ఆధ్వర్యంలో గురువారం జరిగిన భక్తి సంగీత విభావరి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ప్రముఖ సంగీత విద్వాంసులు అనఘా హైమా, ఎ. భారతీ దేవి ఆధ్వర్యంలో 25మంది కళాకారులు శ్రీ భక్త రామదాసు నవరత్న కీర్తనల గోష్ఠి గానం నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో డాక్టర్ గోపాల్ దంపతులు, డాక్టర్ కోగంటి వేంకట శ్రీరంగనాయకి, గుదిమెళ్ళ శ్రీకూర్మనాథస్వామి, నేతి విశ్వేశ్వరరావు దంపతులు, ఆలయ కమిటి ఉపాధ్యక్షుడు లంకా విజయ బాబు తదితరులు పాల్గొని కళాకారులను ఘనంగా సత్కరించారు.



# అణగారిన అభాగ్యుల అభ్యున్నతికి మరో ముందడుగు వేసిన హీల్ సంస్థ





**విజయవాడ రూరల్,మేజర్ న్యూస్:** విజయవాడ శివారు తోటపల్లి గ్రామంలో గల హీల్ పేరడైజ్ సంస్థ అధినేత ఇంగ్లాండ్ లో స్థిరపడిన డా. కోనేరు సత్యప్రసాద్‌చే 1983 లో స్థాపించబడిన హీల్ (హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ ఫర్ ఆల్) స్వచ్ఛంద సేవాసంస్థ గత 32 సంవత్సరాలుగా సామాజిక సేవ, సాధికారత పట్ల తిరుగులేని నిబద్ధతలో గణనీయమైన విజయాన్ని సాధిస్తూ నిరుపేదలు, అనాథలకు సాధికారత కల్పించడానికి హీల్ విద్యా సంస్థలను విశ్వవిద్యాలయ హోదా ప్రతిపాదనకు మార్గదర్శక మార్గంగా బసవయ్య కోవెలమూడి హీల్ అడ్మినిస్ట్రేటివ్ సెంటర్‌ను గురువారం కోవెలమూడి దుర్గాదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా దుర్గాదేవి మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక నేపథ్యంతో సంబంధం లేకుండా ప్రతి వ్యక్తి తన పూర్తి సామర్థ్యాన్ని చేరుకునే సమాజాన్ని సృష్టించడంలో భాగంగా, ఇప్పటివరకు 16 వేలమంది విద్యార్థులను తీర్చిదిద్దిందన్నారు. అనంతరం జరిగిన అలేఖ్య హీల్ ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ సెంటర్ యొక్క శంకుస్థాపన వేగే శ్రీనివాసరావు, వాణిలచేతులమీదుగా నిర్వహించారు. ఇది ఒక ప్రత్యేకమైన కేటగిరీ కింద డీమ్డ్ టు బి యూనివర్శిటీని స్థాపించే దిశగా ఒక ముఖ్యమైన అడుగని తెలిపారు. ఈ ఉత్తేజకరమైన ప్రయత్నం విద్యను అభివృద్ధి చేయడం, కృత్రిమ మేధస్సులో ఆవిష్కరణలను పెంపొందించడం కోసం హీల్ యొక్క అంకితభావాన్ని, ఉన్నత విద్యారంగంలో పరివర్తనాత్మక మార్పులకు మార్గం సుగమం చేస్తుందని, అదేవిధంగా క్రీడలలో నైపుణ్యాన్ని పెంపొందించడానికి, సమాజంలో శారీరక శ్రేయస్సును పెంపొందించడానికి రూపొందించిన అత్యాధునిక సదుపాయం వీరభద్రరావు యలమంచిలి హీల్ సెంటర్ ఫర్ స్పోర్ట్స్ ఎక్సలెన్స్ శంకుస్థాపన యలమంచిలి శుభాకర్ దంపతుల చేతులమీదుగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిధిగా విచ్చేసిన ప్రముఖ సంఘ సేవకులు,శాంత బయోటెక్ సంస్థ వ్యవస్థాపకులు, పద్మభూషణ్ అవార్డు గ్రహీత డాక్టర్ వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ వేలాది మంది అనాథలకు, అంధులకు, దివ్యాంగులకు అండగా నిలిచిన హీల్ సంస్థ సేవల అత్యంత ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమాలలో హీల్ వ్యవస్థాపక అధ్యక్షులు డా. కోనేరు సత్యప్రసాద్, ఉపాధ్యక్షులు జి. డి. వి. ప్రసాదరావు, కార్యదర్శి తాతినేని లక్ష్మీ, కోశాధికారి మార్గాని. రామచంద్రరావు, హీల్ ఇండియా అధ్యక్షులు రామావతార్ యాదవ్ ఐ పి ఎస్, క్యాంపస్ చైర్మన్ పిన్నమనేని ధనప్రకాష్, డైరెక్టర్లు టి. భాస్కర్, వై ఏ చౌదరి, సి హెచ్ చలపతిరావు, మలినేని రంగప్రసాద్, సి ఈ ఓ కూరపాటి అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రవీంద్ర రెడ్డిపై కేసు నమోదు చేయాలి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్.సి సెల్ అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ పులివెందులకు చెందిన నర్రా రవీంద్ర రెడ్డిపై పోలీస్ స్టేషన్‌లో రిపోర్టు చేశారు. వైయస్ఆర్ కడప జిల్లా పులివెందుల మండలం ఆ గ్రమానికి చెందిన నర్రా రవీంద్ర రెడ్డి అనే వ్యక్తి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్.సి సెల్ అధ్యక్షులు ఎం.ఎస్ రాజు, పలు విధాలుగా తప్పుడు వార్తలు సోషల్ మిడియా వేదికగా ప్రచారం చేస్తున్నారని బుధవారం ఫేస్ బుక్ వేదికగా చాలా నీచంగా అసభ్య పదజాలంతో టిడిపి పార్టీ ఎస్.సి సెల్ నాయకులు ఎం.ఎస్ రాజు వ్యక్తిత్వానికి భంగం కలిగించేలా తప్పుడు వార్తలను, పోస్టలను పెట్టడం జరిగిందని, దళిత నాయకుడు కావడంతో చులకన భావంతో ఎం.ఎస్ రాజు రాజకీయ ఎదుగుదల ఓర్వలేక ఈ విధమైన హేయమైన ప్రక్రియకు పాల్గొనడం అసభ్య పదజాలాలతో పరుష పదజాలంతో మాట్లాడడం జరిగిందని రవీంద్ర రెడ్డిపై ఎస్.సి, ఎస్.టి అట్రాసిట్ కేసు నమోదు చేసి అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు. రిపోర్టు చేసిన వారిలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, కర్రా సుధాకర్, మేడికొండ విజయ్, కొల్లూరి ఇమ్మానియేలు, తండు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



# అనుమతుల కొరకు రూ.8వేలు లంచం

## ఏసీబీ అధికారులకు చిక్కిన శానిటరీ ఇన్‌స్పెక్టర్

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** హోటల్ నిర్మాణం కొరకు అనుమతులు కొరగా రూ.8 వేలు లంచం అడిగి ఏసీబీ అధికారులకు శానిటరీ ఇన్‌స్పెక్టర్ చిక్కాడు. అవనిగడ్డ పంచాయితీ కార్యాలయంలో సానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న పవన్ కుమార్‌ను అవనిగడ్డ 2 వ వార్డుకు చెందిన ఆకుల సాయి కృష్ణ, కోడూరు రోడ్డులో ని పెట్రోల్ బంక్ ఎదురుగా కాలువ గట్టుపై ఇడ్లీ బండి నడుపుకుంటుండగా అనుమతుల కోసం పవన్ కుమార్‌ను కలవడంతో రూ.8 వేలు అడిగినట్లుగా ఎసిబీ అధికారులకు సాయి కృష్ణ వివరించడంతో గురువారం సాయికృష్ణ హో టల్ వద్ద సాయి కృష్ణ నుండి పవన్ కుమార్ రూ.8 వేలు తీసుకుంటుండగా ఎసిబీ అధికారులకు దొరికారు. దీనిపై ఎసీబీ ఎఎస్‌బీ స్నేహిత్ విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ఎసిబి, డిసిపి ఆదేశాల మేరకు దాడి నిర్వహించినట్లు చెప్పారు. ఈ దాడిలో ఇన్‌చార్జ్ డిఎస్‌పి ప్రతాప్, ఎస్.ఐలు శ్రీనివాస్, సురేష్, నాగరాజు, రవికుమార్, సత్యనారాయణలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# నిరసన తెలియచేస్తున్న కాంగ్రెస్ పార్టీ నేతలు

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** డిఎస్‌సీ విద్యార్థులకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన చలో సచివాలయం ముట్టడి కార్యక్రమానికి అవనిగడ్డ నుండి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ అందె శ్రీరామమూర్తి ఆద్వర్యంలో నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. 22 వ తేది శుక్రవారం రాష్ట్ర సచివాలయం వద్ద డిఎస్‌సీ అభ్యర్ధులకు మద్దతుగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల పిలుపు నివ్వడంతో అందె శ్రీరాంమూర్తి ఆధ్వర్యంలో అవనిగడ్డ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిడ్ల వీరరాఘవులు మోపిదేవి, చల్లపల్లి, కోడూరు మండల పార్టీ అధ్యక్షుల ఆద్వర్యంలో సుమారు 60 మంది పైగా నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందస్తుగా పోలీసులు నోటీసులు అందచేయకపోవడంతో షర్మిల తలపెట్టిన నిరసనకి చల్లపల్లి బంగ్లా వద్ద కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులతో కలిసి మానవహారం నిర్వహించారు. కొంత మందికి నోటీసులు ఇచ్చి అడ్డుకున్నప్పటికి, నోటీసులు అందని వారు నిరసనలో పాల్గొన్నారు.

# పాలి శ్యామ్ నారీమన్ అకాల మరణం దేశ న్యాయ వ్యవస్థకు తీరని లోటు

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** దేశవ్యాప్తంగా పేరు పొంది అనేక సంచలనాత్మక కేసులను వాదించి తుది శ్వాస వరకు భారత దేశ రాజ్యాంగ ప్రమాణాల కోసం కృషి చేస్తూ ప్రాణం విడిచిన ప్రముఖ న్యాయవాది పాలి శ్యామ్ నారీమన్(95) అకాల మరణం దేశ న్యాయ వ్యవస్థకు తీరని లోటు అని మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ అన్నారు. సుప్రీంకోర్ట్ సీనియర్ న్యాయవాదిగా రాజ్యసభ మాజీ సభ్యునిగా భారతదేశం న్యాయవ్యవస్థలో తనకంటూ ఒక పేజీని ఏర్పాటు చేసుకున్న నారీమన్ మృతి భర్తి చేయలేని లోటని బాలాజీ అన్నారు. సుప్రీంకోర్టు చరిత్రలో కేశవానంద భారతి కేసు లో నారిమన్ ప్రతిభాపాటవాలు న్యాయవాదులకు, లక్షల కేసులు కి ఆదర్శప్రాయమని బాలాజీ అన్నారు. నిరుపేద కుటుంబంలో జన్మించి 70 సంవత్సరాలు దేశ న్యాయ వ్యవస్థలో తన గంభీర స్వరంతో దశాబ్దాల పాటు న్యాయస్థానాలను కంపింపచేసి అనేకమంది న్యాయమూర్తులకు చట్టాల పట్ల అవగాహన పెంచిన మహోన్నత న్యాయవాది నారీ బాలాజీ అన్నారు. భారత దేశ అదనపు సొలిసిటర్ జనరల్‌గా నియమించబడిన ఎమర్జెన్సీకి నిరసనగా రాజీనామా చేయటం నారిమన్ యొక్క గొప్ప వ్యక్తిత్వాన్ని తెలియజేస్తుందని బాలాజీ అన్నారు. 20 సంవత్సరాలు బార్ అసోసియేషన్ ఆఫ్ ఇండియాకు నారీమాన్ 20 యేళ్లు అధ్యక్షునిగా పనిచేసి దేశంలో న్యాయవాదులు హక్కులు పట్ల బాధ్యతల పట్ల చేసిన కృషి మరువలేనిదని అన్నారు.

భారత రాజ్యాంగ కోవిదుడుగా పరిపాలన దక్షిత కలిగిన నాయకుడిగా నారీమన్‌కి పద్మభూషణ్ పద్మ విభూషణ్ అవార్డులు ఇవ్వడం జరిగిందని వారి యొక్క విశిష్ట కృషికి భారతరత్న ఇవ్వాలని బాలాజీ కోరారు. భారతదేశంలో ఉన్న ప్రతి న్యాయవాదికి నారీమన్ జీవితం ఆదర్శప్రాయం అన్నారు. నారీమన్ మృతికి మచిలీపట్నం న్యాయవాదులు తరపున లంకిశెట్టి ఘనంగా నివాళులర్పించారు.

# పెదపట్నం గ్రామ పంచాయతీలో వివిధ అభివృద్ధి పనులను పర్యవేక్షించిన అధికారులు



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** పెదపట్నం గ్రామపంచాయతీ ప్రజా సంక్షేమ భాగంగా తాగునీటి సమస్య పరిష్కారం కొరకు సుమారు 15 లక్షల రూపాయలు అభివృద్ధి పనుల కొరకు గౌరవ మాజీ మంత్రి పేర్ని నానీ మంజూరు చేయడమే కాకుండా వచ్చే నెల మొదటి వారంలోపు పనులు పూర్తి చేసి ప్రారంభము చేయాలనే ఆదేశాల మేరకు పెదపట్నం గ్రామ పంచాయతీలో కొత్తూరు పెదపట్నం శివారు వరకు నిర్మాణం దశలో ఉన్న పైపులైనును మరియు తలకటూరు నుండి వచ్చు మంచినీళ్లు వల్ల నీటి సమస్య లేకుండా ఉండటానికి నిర్మాణం దశలో ఉన్న మంచినీటి సొంపును ఆర్డబ్ల్యూఎస్ అధికారులు పర్యవేక్షించారు.

# ఎన్నికల నేపథ్యంలో సరైన టవర్ సిగ్నల్స్ బ్రాడ్బ్యాండ్ కనెక్షన్లు ఏర్పాటు చేయాలి : జిల్లా కలెక్టర్



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఎన్నికల నేపథ్యంలో సరైన టవర్ సిగ్నల్స్ బ్రాడ్బ్యాండ్ కనెక్షన్లు వారంలోగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి పి రాజాబాబు సర్వీస్ ప్రొవైడర్లను ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం జిల్లా ఎన్నికల అధికారి నగరంలోని వారి క్యాంపు కార్యాలయంలో బిఎస్ఎన్ఎల్ జియో ఫైబర్ నెట్ వోడాఫోన్, ఆక్ట్ సర్వీస్ ప్రొవైడర్ల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికలను పురస్కరించుకొని భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వివిధ రకాల సమాచార సాంకేతిక యాప్లను వినియోగించాల్సి ఉంటుందన్నారు. ఇందుకోసం ప్రత్యేకమైన బ్రాడ్బ్యాండ్ సౌకర్యంతో అంతర్జాల కనెక్షన్లు వారం రోజుల్లోగా ఏర్పాటు చేయాలన్నారు. అంతేగాక పోలింగ్ కేంద్రాల వారీగా సమాచార లోపం లేకుండా స్ట్రాంగ్, మీడియము, వీక్ టవర్ల సిగ్నల్సు జియో కోఆర్డినేట్ వివరాలను అందజేయాలన్నారు. కలెక్టరేట్లో త్వరలో ఒక కంట్రోల్ విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నామని అక్కడ రెండు బిఎస్ఎన్ఎల్ కనెక్షన్లు త్వరగా ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు వారి రాజకీయ ప్రచార ప్రకటనలు ముఖ్యంగా బల్క్ ఎస్ఎంఎస్ లు, వాయిస్ మెసేజ్ లు వంటివి ఓటర్లకు పంపే ముందు తప్పనిసరిగా ఎంసీఎంసీ నుండి ముందస్తుగా అనుమతి పొందాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నీకు అలా కమ్యూనికేషన్ ప్లాన్ నోడల్ అధికారులు సిపివో గణేష్ కృష్ణ, పంచాయతీరాజ్ ఎస్ ఈ విజయ్ కుమారి, బిఎస్ఎన్ఎల్ డిజిఎం ఉమామహేశ్వరరావు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకులు దుర్గా కిషోర్, డిటి శ్యాము, ఎయిర్టెల్, జియో, వోడాఫోన్, ఫైబర్ నెట్, ఆక్ట్ కంపెనీల ప్రతినిధులు చక్రధర్, రవి బాబు, ఎం భాను, అబ్బాస్ హుస్సేన్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక లారీలను అడ్డుకున్న టీడీపీ నాయకులు



**నందిగామ, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్:** మండలం లోని కంచల గ్రామాల సరిహద్దులో ఇసుక డంపింగ్ యార్డ్ వద్ద అక్రమ రవాణా చేస్తున్న ఇసుక లారీలను తెలుగుదేశం పార్టీ శ్రేణులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షులు వీరంకి వీరస్వామి మాట్లాడుతూ అధికార పార్టీ నేతల ఒత్తిడితో కంచల గ్రామానికి చెందిన కొమ్ముకూరి గాబ్రియేలు తన సొంత ఇంటి నిర్మాణానికి ఇసుక తోలుకుంటే అతనిపై కేసు కట్టిన వైనం దుర్మార్గం అన్నారు. అక్రమ ఇసుక రవాణాకు అడుగడుగున అధికార పార్టీ నేతలకు అడుగులకు మడుగులొత్తుతున్న అధికారుల తీరు నిజంగా శోచనీయం అన్నారు. తక్షణమే అక్రమ ఇసుక రవాణా చేస్తున్న లారీలను అదుపులోకి తీసుకొని బాధితులపై శాఖపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని మేము డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ తిరుపతమ్మ అమ్మవారి పెద్ద తిరునాళ్ల ఏర్పాట్లు పూర్తి

**పెనుగంచిప్రోలు ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో వేంచేసి ఉన్న శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారి కి ఐదు రోజులు పాటు జరిగే పెద్ద తిరునాళ్ల మహెూత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, శుక్రవారం తెల్లవారుజామున ఉదయం గం.6-01ని లకు అఖండ జ్యోతి స్థాపన, హెూమగుండ ప్రజ్వలన, శివాలయంలో తిరుముడి సమర్పణ, అనంతరం దీక్షా స్వాములకు అన్నదానం, రాత్రి గం 9-23 నిఎలకు శ్రీ గోపయ్య శ్రీ తిరుపతమ్మ అమ్మవారి కళ్యాణ మహెూత్సవం అంగరంగ వైభవంగా జరుగును. అనంతరం శనివారం మధ్యాహ్నం గం 2-36 ని.లకు జలబిందెల మహెూత్సవం, అనంతరం ఆదివారం ఉదయం గం 10-30 నిఎలకు ఉదయ పొంగళ్ళు నివేదన, అంకుసేవ, తదనంతరం సోమవారం రాత్రి గం 10-18 నిఎలకు దివ్వెన బండారు, అనంతరం మంగళవారం ఉదయం గం 10-31 నిఎలకు పూర్ణాహుతితో ఈ పెద్ద తిరునాళ్ల మహెూత్సవం ముగింపు, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, డిప్యూటీ కలెక్టర్, దేవస్థాన కార్య నిర్వహణాధికారి కె రమేష్ నాయుడు, ధర్మకర్తలి మండల చైర్మన్ జంగాల శ్రీనివాసరావు తెలియజేశారు.

## మహాశివరాత్రి ఏర్పాట్లపై సమీక్ష



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** మహాశివరాత్రి ఉత్సవాల నిర్వహణపై అన్ని శాఖల అధికారులతో బందరు ఆర్డీవో ఎం. వాణి సమీక్ష నిర్వహించారు. పెదకళ్లేపల్లిలో మహాశివరాత్రి ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా కృష్ణానదిలో పుణ్యాస్నానాలు ఆచరించేందుకు లక్ష మంది భక్తులు వస్తారని అంచనా వేశారు. కృష్ణానదిలో భక్తులు పుణ్యాస్నానాలు ఆచరించేందుకు ఏ విధమైన ఆటంకాలు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. గ్రామస్తులు పలు సమస్యలను ఆర్డీవో దృష్టికి తీసుకువచ్చారు. దేవస్థానం ఆధ్వర్యంలో భక్తులకు కల్పించే సౌకర్యలను, భక్తులకు వేగంగా దర్శనమయ్యేలా ప్రత్యేకంగా ఏర్పాటు చేయనున్నట్లు ఆలయ కార్యదర్శి చక్రధరరావు ఆర్డీవోకు తెలియజేశారు. రథోత్సవం సందర్భంగా గ్రామంలో భక్తులు కొబ్బరికాయలు సమర్పించి స్వామివారిని దర్శించుకు నేలా గ్రామస్థులకు అవకాశం కల్పించేలా చూడాల్సిందిగా పలువురు గ్రామస్తులు అధికారులకు తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా పెదకళ్లేపల్లికి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేస్తారని, నిర్ణీత ప్రదేశంలో పార్కింగ్ కు స్థల సేకరణ చేయాలని, భక్తులు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా అధికారులకు సహకరించాలని కోరారు. ఆర్డీవో అధ్యక్షతన జరిగిన సమావేశంలో అవనిగడ్డ డిఎస్పీ మురళీధర్, సర్పంచ్ అరజా సంధ్యారాణి, ఆలయ ఈవో విన్.ఎస్.చక్రధరరావు, వైస్ ఎంపీపీ కడవకొల్లు సీతారామాంజనేయులు, ఎంపీటీసీ ఆరజా ఆశాదేవి, చల్లపల్లి సీఐ నాగ ప్రసాద్, ఎంపీడీవో శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్ ఆయా శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జగన్ సిద్ధం పేరుతో దూసుకెళ్తుంటే..

## తమ ఫ్లెక్సీల పక్కన ఫ్లెక్సీలు పెట్టి యుద్ధమంటే ఎలా పవన్



**గుడివాడ, మేజర్ న్యూస్:** జగన్మోహన రెడ్డి సిద్ధం పేరుతో దూసుకెళ్తుంటే.. తమ ఫ్లెక్సీల పక్కన ఫ్లెక్సీలు పెట్టి యుద్ధమంటే ఎలాగాని ఎమ్మెల్యే కొడాలి నాని ఎద్దేవా చేశారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ యుద్ధం కామెంట్స్ కు మాజీ మంత్రి కొడాలి నాని మీడియా ముఖంగా స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. పవన్ కళ్యాణ్ ఎక్కడ యుద్ధం చేస్తాడు, చంద్రబాబు, బీజేపీలు ఎక్కడ యుద్ధం చేస్తారో ముందు చెప్పాలన్నారు. అందరూ కలిసి యుద్ధం చేస్తారా, పోనీ ఎవరు ఎవరితో యుద్ధం చేస్తారో దానికైనా స్పష్టత ఉందా అని పవన్ ని ప్రశ్నించారు. బీజేపీ వాళ్ళతో కలిసి పవన్, చంద్రబాబు యుద్ధం చేస్తారా, ముగ్గురూ కలిసి ఎక్కడెక్కడ యుద్ధం చేస్తారో దానికైనా స్పష్టత ఉందా అంటూ ఎమ్మెల్యే సెటైర్లు వేశారు. టీడీపీ, జనసేనలో టిక్కెట్లు ఆశించేవారికైనా ఈ విషయాలు తెలుసా అని ప్రశ్నించారు. ఎవరు ఎన్ని సీట్లలో పోటీచేస్తారో ముందు క్లారిటీ తెచ్చుకోండి తర్వాత యుద్ధం చేయండని స్పష్టం చేశారు. ఫ్లెక్సీల పక్కన ఫ్లెక్సీలు పెడితే అది యుద్ధం అవ్వదని కామెడీ పోస్ట్ అవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులు వాలంటీర్లు



**నందివాడ,మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన నందివాడ గ్రామం లో కొండపల్లి కళ్యాణ మండపంలో వాలంటీర్లకు వందనం కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు.మండలంలోని 228మంది గ్రామ వాలంటీర్లు ఉండగా ఒకరికి సేవా వజ్ర, ఐదుగురికి సేవ రత్న, 217 మందికి సేవా మిత్ర అవార్డులతో పాటు రూ. 34,50000 నగదును, పురస్కారాలు ఎమ్మెల్యే కొడాలి నాని అందజేసి వాలంటీర్లను సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొడాలి నాని మాట్లాడుతూ సాంకేతిక కారణాలతో పురస్కారాలకు అర్హత కోల్పోయిన 5మంది వాలంటీర్లకు ఒక్కొక్కరికి 15 వేల చొప్పున రూ.75వేల వ్యక్తిగత నగదును ఎమ్మెల్యే కొడాలి నాని ప్రోత్సాహంగా ప్రకటించారు. ప్రజలపై మమకారంతో స్వచ్ఛందంగా గౌరవ వేతనంతో పని చేస్తూ, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదులుగా వాలంటీర్లు అందిస్తున్న సేవలను ఎమ్మెల్యే నాని కొనియాడారు. ఎటువంటి వివక్షత చూపకుండా ప్రజలకు సేవలు అందిస్తున్న వాలంటీర్లను ప్రోత్సహించేందుకే ప్రభుత్వం ఈ కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. కుటుంబ సభ్యుడు మాదిరి ప్రజలకు సహాయం చేస్తున్న వాలంటీర్ల పేరు చెబితే చంద్రబాబు ఉలిక్కి పడుతున్నాడని ఆయన అన్నారు.వానర సైన్యాన్ని చూసి లంకాధిపతి రావణుడు ఎలా వణికి పోయాడో రాజకీయ రావణాసూరుడు చంద్రబాబు అండ్ కో బ్యాచ్ వాలంటీర్లను చూస్తే అలాగే వణికి పోతున్నారన్నారు. ప్రజలకు అన్యాయం చేసే రాజకీయ రావణాసూరుడిని, వానర సైన్యం మాదిరి తరిమికొట్టాలని వాలంటీర్లకు ఆయన పిలుపునిచ్చారు.ఏ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజలకు మంచి జరుగుతుందో, ప్రజలకు వాలంటీర్లు వివరించాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. సేవా దృక్పథంతో ప్రజలకు సేవ చేస్తున్న వాలంటీర్లతో అతి త్వరలో ఆత్మీయ సమావేశం నిర్వహిస్తానని ఎమ్మెల్యే నాని అన్నారు.కార్యక్రమంలో ఎంపీపీ పెయ్యాల అదాం, జడ్పిటిసి కందుల దుర్గా కుమారి,వైస్ ఎంపీపీ పూడి సుధాకర్,ఎంపీటీసీ చైతన్య కుమారి,వైసిపి నాయకులు దేశి రెడ్డి రామ్మోహన్ రెడ్డి,కొండపల్లి చంద్రశేఖర్ రెడ్డి గూడపాటి వెంకటేశ్వరరావు,కొండపల్లి రంగారెడ్డి,కృష్ణారెడ్డి పలువురు ఎంపీటీసీ సభ్యులు , సర్పంచులు వైఎస్ఆర్సిపి నాయకులు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ విఘ్నేశ్వర స్వామి దేవస్థాన కాలక్షేప మండప ప్రారంభోత్సవాలు



**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడివాడ మెయిన్ రోడ్డులో వేంచేసిన శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో ధర్మకర్తల కమిటీ ఆధ్వర్యంలో నిర్మాణం పూర్తి చేసుకున్న దేవస్థాన కాలక్షేప మండప ప్రారంభోత్సవాలు గురువారం అత్యంత వైభవంగా జరిగాయి. వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య స్వామివారికి విశేష అభిషేకాలు చేసిన ఎమ్మెల్యే కొడాలి నాని, శాస్త్రోక్త పూజలు నిర్వహించి కాలక్షేప మండపాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొడాలి నాని మీడియాతో మాట్లాడుతూ గుడివాడ పట్టణంలో విశిష్టత కలిగిన శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో కాలక్షేప మండప నిర్మాణానికి గత అనేక దశాబ్దాలుగా జరుగుతున్న ప్రయత్నాలు నేటికి నెరవేరాయన్నారు. ఏ మంచి కార్యక్రమం నిర్వహించాలన్న ప్రతి ఒక్కరు గణపతి పూజతో మొదలు పెడతారని, అలాంటిది స్వామివారి కాలక్షేప మండపం నా చేతుల మీదుగా ప్రారంభం కావడం అదృష్టంగా భావిస్తున్నా నని ఎమ్మెల్యే నాని అన్నారు. స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే కొడాలి నాని ఆకాంక్షించారు. ప్రభుత్వ సహకారం లేకపోయినా పూర్తిగా దాతల సహకారంతో 50 లక్షలతో మండప నిర్మాణాన్ని పూర్తిచేసిన ధర్మకర్తల కమిటీ సభ్యులను ఎమ్మెల్యే కొడాలి నాని అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసిపి అధ్యక్షుడు గొర్ల శ్రీను, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చింతల భాస్కరరావు, దేవస్థాన చైర్మన్ గంటా చంద్రశేఖర్, సభ్యులు బంటుమిల్లి సూర్యనారాయణ, బొర్రా రవి కుమార్, సిద్దాబత్తుల నీలవేణి, ఆరేటి భారతి, కాకొల్లు రాధిక, తాత రజనీకుమారి, వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి ఎంవి నారాయణరెడ్డి,ఈఓలు వీడీడీ ప్రసాద్, నటరాజన్ షణ్ముగం, జూనియర్ అసిస్టెంట్ వీరంకి శ్రీనివాసరావు, దేవస్థాన అర్చకులు కపిలవాయి గోపాల శాస్త్రి, సిబ్బంది జాలాది వెంకటనారాయణ, మాజీ కౌన్సిలర్లు జోగా సూర్య ప్రకాష్, వీరిశెట్టి నరసింహారావు, మాదాసు వెంకటలక్ష్మి, వైసిపి నాయకులు అగస్త్యరాజు కృష్ణమోహన్,అడపా పండు, వెంపటి సైమన్, రమణ కుమార్, చంద్రాల హరి రాంబాబు, పంచకర్ల వెంకట్, షేక్ బాజీ, భక్తులు పాల్గొన్నారు.

# దళితుల సంక్షేమం తెలుగుదేశం పార్టీ ధ్యేయం



**వత్సవాయి ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్ :** మండలంలో మక్కపేట, భీమవరం గ్రామాలలో తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు సొంగ సంజయ్ వర్మ సుడిగాలి పర్యటన చేశారు. ఆదివారం జగ్గయ్యపేట శుభమస్తు ఫంక్షన్ హాల్లో జరగబోయే నియోజకవర్గ స్థాయి దళితుల ఆత్మీయ సమ్మేళనానికి ప్రతి ఒక్క దళితుడు హాజరు కావాలని గ్రామాల్లో ఉన్న దళితులను ఆయన కోరి కరపత్రాలు అందించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ 200 రూపాయల పెన్షన్ నుండి 2000 రూపాయల పెన్షన్ వరకు డప్పు కళాకారులకు, చర్మ కార్మికులకు, ఒంటరి మహిళలకు పెన్షన్ పెంచిన ఘనత తెలుగుదేశం పార్టీదే అన్నారు. ఎస్సీలకు కార్పొరేట్ విద్యను అందించే క్రమంలో సంవత్సరానికి 50 వేల మందిని దళిత విద్యార్థినీ విద్యార్థులకు ఉచిత విద్య అందించిన ఘనత తెలుగుదేశం పార్టీదే అన్నారు. చంద్రన్న బీమా పథకం ద్వారా సాధారణ మరణం పొందిన ప్రతి దళిత కుటుంబానికి రెండు లక్షల రూపాయలు ప్రమాద శాతూ చనిపోతే ఐదు లక్షల రూపాయలు ఇచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీదే అన్నారు. దేశంలో దళిత రాష్ట్రపతిని చేయడానికి ప్రముఖ పాత్ర వహించిన ఘనత తెలుగుదేశం పార్టీదే అన్నారు. క్రిస్మస్ కానుక రాష్ట్రంలోనే దళిత కుటుంబాలకు అందించిన ఘనత తెలుగుదేశం పార్టీదే అన్నారు. నూతన పారిశ్రామిక విధానం కొరకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా దళితులకు రుణ సదుపాయం కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీదే అన్నారు. డ్వాక్రా రూపకల్పన మరియు మహిళలకు దీపం పథకం ద్వారా రాష్ట్రంలోనే ప్రతి మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్ ఇచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీదే అన్నారు. రాష్ట్రంలోని దళితులకు భూమి కొనుగోలు పథకం కింద 2386 ఎకరాలు భూమిని ఇచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీదే అన్నారు. రాష్ట్రంలో దళితులకు పక్కా గృహాలు నిర్మించిన ఘనత తెలుగుదేశం పార్టీదే అన్నారు. దళిత క్రైస్తవులు జెరూసలేం వెళ్ళటకు ఆర్థిక సహాయం అందించిన ఘనత తెలుగుదేశం పార్టీదే అన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా దళితులకు నిధులను కేటాయించిన ఘనత తెలుగుదేశం పార్టీదే అన్నారు. దళితులకు బ్యాక్లాగ్ పోస్టులు ద్వారా ఉద్యోగాలు కల్పించి ఆయా ఉద్యోగాలకు పదోన్నతులు కల్పించి వారి భవిష్యత్తును బంగారు బాటలు వేసిన తెలుగుదేశం పార్టీ అన్నారు. ఇలాంటి మహోత్తరమైన కార్యక్రమాలు ఒక్క తెలుగుదేశం పార్టీ ద్వారానే మన జీవితాలకు వెలుగు వస్తుందని ఆయన ఆశ భావం వ్యక్తం చేసారు.ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలనీ ఆయన దళితులను కోరారు.ఈ కార్యక్రమంలో అన్నేపాక దుర్గా రావు, బొబ్బిళ్లపాటి ప్రసాద్, ప్రభూజీ, మార్నాపూడి వంశీ, ఆదిమళ్ళ రమేష్, గుడేటి వెంకటనారాయణ,పిల్లెం కొండ, యంద్రాతి డేవిడ్, తాళ్ళూరి వెంకటరత్నం,పిల్లెం చిన్న కొండ, గుడేటి యోహాను,పిల్లెం సాయి, పేరం వెంకి తదితరులు పాల్గొన్నారు.

### సంప్రదాయేతర ఇంధన వనరుల వినియోగంలో..

# రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపాలన్నదే లక్ష్యం...





### నెడ్ కాప్ నూతన చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన వేల్పుల రవికుమార్

ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ : సంప్రదాయేతర ఇంధన వనరుల వినియోగంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపి భావితరాలకు ఇంధన కొరతను నివారించాలన్నదే లక్ష్యంగా సేవలందిస్తానని నెడ్ కాప్ నూతన చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన వేల్పుల రవికుమార్ తెలిపారు. నెడ్ కాప్ రాష్ట్ర నూతన చైర్మన్‌గా నియమితులైన వేల్పుల రవికుమార్ గురువారం తాడేపల్లిలోని సంప్రదాయేతర ఇంధన వనరుల సంస్థ ప్రధాన కార్యాలయంలో పదవీ బాధ్యతలను స్వీకరించారు. అనంతరం రవికుమార్ మాట్లాడుతూ నానాటికి అంతరిస్తున్న ఇంధన వనరులను కాపాడాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం సంప్రదాయేతర ఇంధన వనరుల వినియోగంపై దృష్టి సారించిందన్నారు. సౌర శక్తిని వినియోగించుకొనే వారిని ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి సంప్రదాయేతర ఇంధన వనరుల సంస్థ ద్వారా కోట్లాది రూపాయలు రాయితీలను మంజూరు చేసి సోలార్ ప్యానల్స్ ను అమర్చుకొనేందుకు చర్యలు తీసుకున్నారన్నారు. ఆయన లక్ష్యాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు తాను శాయిశక్తుల కృషి చేస్తానన్నారు. దళిత సామాజిక వర్గాల వారికి కూడా సముచిత స్థానం కల్పించి సామాజిక న్యాయానికి ప్రాధాన్యతనిస్తూ న్యూ & రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఏపీ లిమిటెడ్ (నెడ్ కాప్) చైర్మన్ గా తనను నియమించడం ముఖ్యమంత్రి దార్శనికతకు నిదర్శనం అన్నారు. తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించి శాఖకు గుర్తింపు వచ్చేల శక్తి వంచన లేకున్నా కృషి చేస్తానన్నారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామం, వార్డు సచివాలయాలలో సౌర విద్యుత్ పరికరాలు ఏర్పాటు చేసి పూర్తిగా సౌర విద్యుత్ ను వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. బహుళ అంతస్తులు నిర్మించుకునే వారు వ్యాపార, వాణిజ్య రంగాలకు, భవనాలకు సౌర విద్యుత్ ఏర్పాటు తప్పనిసరి చేస్తున్నామన్నారు. సౌర విద్యుత్ పరికరాలు ఏర్పాటు చేసుకొనే ఔత్సాహిక రైతులకు రాయితీపై సౌర శక్తి పరికరాలను ఏర్పాటు చేసేందుకు ప్రాధాన్యతనిస్తామన్నారు. విద్యుత్ చార్జీలు నానాటికి భారం అవుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో సౌర శక్తి వినియోగంపై ప్రజలను చైతన్య వంతులను చేసి ఇంధన వనరుల వినియోగాన్ని కాలుష్య రహిత సమాజాన్ని నిర్మించేందుకు కృషి చేస్తానని చైర్మన్ రవికుమార్ అన్నారు. తొలుత పూజ కార్యక్రమాలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వచనం తీసుకున్నారు. బాధ్యతలు స్వీకరించిన చైర్మన్ ను ప్రభుత్వ విప్, శాసన సభ్యులు సామినేని ఉదయభాను, శాసన మండలి సభ్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్, ఎస్సీ కమిషన్ సభ్యులు కాలే పుల్లారావు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం. శేషగిరిరావు, లిడ్ కాప్ చైర్మన్ కాకుమాను రాజశేఖర్, మానవ హక్కుల కమిషన్ సభ్యులు జి. శ్రీనివాసరావు, దళిత సంఘం నాయకులు వేల్పుల జాన్ అజయ్ కుమార్, రాష్ట్ర నెడ్ కాప్ వీసీ అండ్ ఎండి ఎస్. రమణారెడ్డి, జనరల్ మేనేజర్లు జి. ఎర్రం రెడ్డి, కె. శ్రీనివాసులు, జి. హరినాథ్ బాబు, ప్రాజెక్ట్ డైరెక్టర్లు నానిబాబు, బుచ్చిబాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె. శ్రీనివాసరావు, తదితరులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# డిజిటల్ అనుసంధానంతో సుస్థిర ఆదాయం



### రైతుగ్రూపులు ఈ-మార్కెటింగ్ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

### ప్రత్యేక మేళాను సందర్శించి రైతులను ప్రోత్సహించాలి

### జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్ : ఆధునిక సాంకేతిక ప్రపంచంలో అందుబాటులో ఉన్న డిజిటల్ మార్కెటింగ్ అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా రైతులు సుస్థిర ఆదాయాన్ని పొందొచ్చని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. విజయవాడ మేరీస్ స్టెల్లా ఇండోర్ స్టేడియంలో నాబార్డు ఏపీ ప్రాంతీయ కార్యాలయం.. స్మాల్‌ఫార్మర్స్ అగ్రీ బిజినెస్ కన్సార్టియం (ఎస్ఎఫ్ఏసీ), ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ (ఓఎన్‌డీసీ) భాగస్వామ్యంతో తరంగ్ పేరుతో ఏర్పాటుచేసిన రైతు ఉత్పత్తిదారుల సంస్థల ఉత్పత్తులు ప్రదర్శన, అమ్మకం మేళాను కలెక్టర్ డిల్లీరావు గురువారం ప్రారంభించారు. నాబార్డు జీఎం డా. కేవీఎస్ ప్రసాద్, డీజీఎం సీఆర్ అబువరాజన్ తదితరులతో కలిసి 44 స్టాళ్లను సందర్శించి.. వాటిని ఏర్పాటు చేసిన రైతు గ్రూపుల సభ్యులతో మాట్లాడారు. డిజిటల్ చెల్లింపులు చేసి ఒక ఎఫ్‌పీవో ఉత్పత్తులను స్వయంగా కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ ఈ నెల 22 నుంచి 24 వరకు జరిగే మేళాకు ప్రజలు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది పెద్దఎత్తున తరలివచ్చి చిన్న రైతులను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. రైతులకు ఆధునిక ఈ-మార్కెటింగ్ అవకాశాలను దగ్గర చేసేందుకు, సేంద్రియ విధానంలో, నాణ్యతతో బయటకు వచ్చిన రైతు ఉత్పత్తులను ప్రజలకు పరిచయం చేసే గొప్ప లక్ష్యంతో నాబార్డు దేశ వ్యాప్తంగా తరంగ్ పేరుతో 50 రైతు ఉత్పత్తిదారుల సంస్థల ఉత్పత్తుల మేళాలను నిర్వహించనుందని.. ఇందులో భాగంగా తొలి మేళాకు విజయవాడ వేదిక కావడం ఆనందంగా ఉందన్నారు. రైతులకు కేవలం ఇన్‌పుట్స్ ఇచ్చి వదిలేయకుండా వారిని నాబార్డు, బ్యాంకులు, స్మాల్‌ఫార్మర్స్ అగ్రీ బిజినెస్ కన్సార్టియం (ఎస్ఎఫ్ఏసీ) వంటివి చేయిపట్టి నడిపించి మంచి మార్కెటింగ్ విధానంతో లాభాలు ఆర్జించేలా చేస్తున్నాయని పేర్కొన్నారు. ఓఎన్‌డీసీ సేవలను రైతు గ్రూపులు సద్వినియోగం చేసుకోవడం ద్వారా తమ ఉత్పత్తు లకు మంచి ఆదాయం వచ్చేలా చూసుకోవచ్చని.. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ రూపురేఖలను మార్చడంలో నాబార్డు చేస్తున్న కృషి ప్రశంసనీయమని కలెక్టర్ డిల్లీరావు పేర్కొన్నారు.

**రైతుల సంక్షేమానికి వినూత్న కార్యక్రమాలు : నాబార్డు జీఎం డా. కేవీఎస్ ప్రసాద్**

నాబార్డు జీఎం డా. కేవీఎస్ ప్రసాద్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం లక్ష్యంగా నాబార్డు వివిధ వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తోందని.. ఇందులో భాగంగా ప్రత్యేకంగా రైతు ఉత్పత్తిదారుల సంస్థలతో మేళాను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఓఎన్‌డీసీ వంటి ఆన్‌లైన్ పోర్టల్స్‌ను ఉపయోగించుకోవడం ద్వారా వినియోగదారులకు మరింత చేరువ కావడం ద్వారా మంచి ఆదాయం పొందవచ్చన్నారు. వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా తమ ఉత్పత్తులకు విలువను జోడించడం ద్వారా మంచి ప్రయోజనం ఉంటుందని డా. కేవీఎస్ ప్రసాద్ పేర్కొన్నారు. కార్యక్రమంలో నాబార్డు డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎంఎస్ఆర్ చంద్రమూర్తి, ఎన్టీఆర్ జిల్లా నాబార్డు అధికారి ఎం.చౌసాల్కర్, స్మాల్‌ఫార్మర్స్ అగ్రీ బిజినెస్ కన్సార్టియం ప్రతినిధి కుల్‌వీర్ సింగ్, బ్యాంక్ ఆఫ్ బరోడా డీజీఎం చందన్ సాహు, కెనరా బ్యాంకు డివిజనల్ మేనేజర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.





### దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

చల్లపల్లి మేజర్ న్యూస్ : రాప్తాడు సిద్ధం సభలో ఓ పత్రిక ఫోటో జర్నలిస్ట్ శ్రీకృష్ణపై, కర్నూలు ఈనాడు కార్యాలయంపై దాడులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, పత్రికా స్వేచ్ఛను కాపాడాలని అఖిలపక్ష నేతలు డిమాండ్ చేశారు. గురువారం చల్లపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట పలువురు నేతలు నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులు రోజురోజుకీ పెరిగిపోవటం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ఢిల్లీలో వారం రోజులుగా జరుగుతున్న రైతాంగ పోరాటాలపై ప్రధాని జరుపుతున్న దారుణ మారణకాండను ఖండిస్తున్నామని తెలిపారు. పంజాబ్ యువరైతు శుభకరణ్ సింగ్ను హర్యానా పోలీసులు కాల్పులలో పొట్టనపెట్టుకోవటాన్ని నేతలు తీవ్రంగా ఖండించారు. రైతు సమస్యలను కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ బాబు, సీపీఎం మండల కార్యదర్శులు యద్దనపూడి మధు, వాకా రామచంద్రరావు, కాంగ్రెస్ అధ్యక్షుడు మీర్ రిజ్వాన్, ఎంఎల్ పార్టీ నేత పరుచూరి జనార్దన్, సీఐటీయూ కార్యదర్శి మహమ్మద్ కరీముల్లా, ప్రజాసంఘాల నేతలు దాసి సీతారామరాజు, చోడాబత్తిన ఆదినారాయణ, జగ్గారపు బాబూరావు, అన్వర్ భాషు తదితరులు పాల్గొన్నారు.

### రైతుల డిమాండ్లపై కేంద్రప్రభుత్వ వైఖరి దుర్మార్గం.

గుడివాడ, మేజర్ న్యూస్: రై తుల డిమాండ్లపై కేంద్రప్ర భుత్వ వైఖరి దుర్మార్గమని సీపీఎం నాయకులు ఆర్సీపీ రెడ్డి ధ్వజమెత్తారు. ఢిల్లీలో రైతుల పోరాటానికి గుడివాడ సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుంది పేర్కొన్నారు. ఈ విషయమై పార్టీ కార్యాలయంలో గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. గతంలో మూడు నల్ల వ్యవసాయ చట్టాలు తెచ్చినప్పుడు సంవత్సరం పాటు రైతులు పోరాటం చేసిన తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వాళ్లకి రిటర్న్ గా నేను కనీస మద్దతు ధరను చట్టం చేస్తానని, చనిపోయిన రైతులకు నష్టపరిహారం ఇస్తా నని, కేసులన్నీ ఎత్తేస్తానని హామీ ఇవ్వటం జరిగిందన్నారు. ఆ సందర్భంలో ఆరోజు ఢిల్లీలో రైతులు పోరాటం విరమించినట్లు చెప్పారు. సంవత్సరం పాటు అనేక రకాలుగా రైతులు ఆందోళన చేసినా, ఆందోళనలను విరమించేందుకు ప్రధాని మోడీ, బీజేపీ ప్రభుత్వం హామీ ఇచ్చి డిమాండ్ల పరిష్కారాన్ని తుంగలో తొక్కారన్నారు. ప్రధాని మోడీ ఇచ్చిన మాట నెరవేరుస్తారని ఓపికతో ఎదురు చూసిన రైతులు తప్పనిసరి పరిస్థితిలో ఎన్నికల ముందు మరోసారి రోడ్డెక్కారన్నారు. ఇంతవరకు కనీసం మద్దతు ధర చట్టం చేయలేదు, కాబట్టి చట్టం చేయాలని రైతులు ఆందోళనలు మొదలు పెడితే ప్రధాని మాట్లాడకుండా ఇచ్చిన మాట తప్పడం, ఇంతకంటే దౌర్భాగ్యం మరొకటి లేదన్నారు. ప్రధానికి ఇతర దేశాల్లో మంచి పేరు ప్రతిష్టలు వస్తున్నాయని బీజేపీ శ్రేణులు గొప్పలు చెప్పడమేకానీ దేశంలో రైతు సమస్యల మీద ప్రధాని ఇచ్చిన మాట తప్పడం దౌర్భాగ్యమన్నారు. కాబట్టి ఢిల్లీలో జరిగే ఆందోళనకు, రైతాంగ పోరాటానికి కేంద్రం, ప్రధాని పూర్తి బాధ్యత వహించాలన్నారు. ప్రధాని ఇచ్చిన మాట ప్రకారం పంటలకు గిట్టుబాటు ధరలపై చట్టం చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి సమీర్, కేవీపీఎస్ నాయకులు వేసి పోగు ఎస్సై పాల్గొన్నారు.

### అభివృద్ధిలో ముందున్న విజయవాడ



విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ : అభివృద్ధిలో విజయవాడ ముందడుగులో ఉందని విజయవాడ నగరపాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి గురువారం ఉదయం 41, 42, 43వ డివిజన్లోని వెంకటేశ్వర ఫౌండ్రీ రోడ్డుకు బి టి రోడ్ నిర్మాణం, పేపర్ బాక్స్ వేయుటకు శంకుస్థాపన చేసిన కార్యక్రమంలో అన్నారు. పశ్చిమ నియోజకవర్గం పరిధిలో గల 41 42 43వ డివిజన్లోని వెంకటేశ్వర ఫౌండ్రీ రోడ్డునకు బిటి రోడ్డు నిర్మాణము, పేవర్ బ్లాక్స్ వేయుటకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి. ఈ సందర్భంగా మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం నిధులతో మూడు కోట్ల ఐదు లక్షల రూపాయల అంచనా విలువ అయినా బీటీ రోడ్, పేపర్ బ్లాక్ వేయుటకు కేవలం శంకుస్థాపన శిలాఫలకాలతోనే కాదు ప్రారంభోత్సవం కూడా చేస్తారని అన్నారు. 900 మీటర్ల పొడవైన కాలుష్య రహితమైన డస్ట్ ఫ్రీ రోడ్స్ వేస్తున్నట్లు తెలిపారు. విజయవాడలోనే కాదు ఆంధ్ర రాష్ట్రంలోనే కనీవిని జరిగినంత అభివృద్ధి కేవలం ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోనే జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం ఇంచార్జ్ షేక్ ఆసిఫ్, 41వ డివిజన్ కార్పొరేటర్ మొహమ్మద్ ఇర్ఫాన్, 42వ డివిజన్ కార్పొరేటర్ పడిగపాటి చైతన్య రెడ్డి,వఫ్క్ బోర్డ్ ప్రెసిడెంట్ గౌస్ మొహిద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# చల్లపల్లిలో టీడీపీ కార్యాలయం ప్రారంభం



**చల్లపల్లిమేజర్ న్యూస్ :** చల్లపల్లిలో టీడీపీ కార్యాలయాన్ని తెలుగు దేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు,మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కొనకళ్ల మాట్లాడుతూ, టీడీపీ.. జనసేన కూటమి రాష్ట్రంలో అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకతను తెలియచేశారు. వైసీపీ ప్రభుత్వం చట్టాలను అతిక్రమించి ఇసుక దోపిడీ చేస్తున్నారన్నారు. సాంకేతికరంగాన్ని అభివృద్ధి చేసింది చంద్రబాబేననీ, హైటెక్ సిటీ నిర్మాణంతో ప్రపంచ దేశాధినేతలచే ప్రశంసలు పొందారని తెలిపారు. చంద్రబాబు ఐదేళ్ల పాలనలో కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేశారన్నారు. పారిశ్రామికంగా నవ్యాంధ్రను అభివృద్ధిబాట పట్టించారని తెలిపారు. జగన్ ప్రభుత్వం కమీషన్లకు కక్కుర్తి పడి బందరులో నాసిరకం పోర్టును నిర్మిస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబు హయాంలో పనులు ప్రారంభిస్తే, అధికారంలోకి రాగానే టెండర్లు రద్దుచేసి అనుకూలమైన వారికి పనులు అప్పచెప్పి నాసిరకం పోర్టును నిర్మిస్తున్నారని విమర్శించారు. మచిలీపట్నంలో పోర్టు నిర్మాణం అంటే హంసలదీవి నుంచీ మంగినపూడి బీచ్ దాకా సముద్రతీరం అంతా పోర్టును అభివృద్ధి చేయాలనీ, ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుచేయాలి, ఇండస్ట్రీస్ రావాలి, ఈ ప్రాంతం యువతకు ఉద్యోగాలు రావాలనీ, పోర్టు కోసం తాము పోరాడిందీ, కోరుకుందీ అదేనన్నారు. రాజకీయాల్లో ఎన్నికల సమయంలో పుకార్లు వస్తుంటాయనీ అవనిగడ్డలో అభ్యర్థిగా బుద్ధప్రసాద్ ఉంటారనీ, ఆయనను గెలిపించుకోవాలన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉంటారు, అవనిగడ్డ ఎమ్మెల్యేగా బుద్ధప్రసాద్ ఉంటారని చెప్పారు. ఎన్నికల్లో కార్యకర్తలే కీలకపాత్ర అనీ, కార్యకర్తలు లేనిదే పార్టీలేదన్నారు. మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ, చల్లపల్లి కార్యకర్తలను చూస్తే గర్వంగా అనిపిస్తుందన్నారు. ఉత్సాహంగా పనిచేసే కార్యకర్తలు అవనిగడ్డలో టీడీపీ జెండాను రెపరెపలాడించాలని కృషిచేస్తున్నారని తెలిపారు. ఈ ఐదేళ్లలో అభివృద్ధిలో అవనిగడ్డ నియోజకర్గం వెనుకబడిందన్నారు. ఇసుక..మట్టిలో కోట్లు గడించి ఆ కోట్లతో ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ సొమ్మును గౌరవ వేతనంగా ఇస్తూ వాలంటీర్లను పార్టీ కార్యక్రమాలకు ఉపయోగించుకోవాలని చూడటం దుర్మార్గమన్నారు. వాలంటీర్లు పోలింగ్ ఏజెంట్లుగా కూర్చోవాలనీ, వృద్ధులకు పోస్టల్ బ్యాలెట్లు తెచ్చి వైసీపీకి ఓట్లు వేయించాలని ధర్మాన ప్రసాదరావు చేసిన వ్యాఖ్యలపై బుద్ధప్రసాద్ మండిపడ్డారు. అన్ని వ్యవస్థలనూ నిర్వీర్యం చేస్తున్న ఘనత జగన్ ప్రభుత్వానిదేననీ, యూజ్ లెస్ ఫెలోస్ అని స్పీకర్ సభ్యులను అంటుంటే ఆ సభకు ఏం గౌరవం ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఐఏఎస్, ఐపీఎస్ ను చూస్తే చాలా బాధేస్తుందన్నారు. నా ఎస్సీలు, నా బీసీలు అంటూ వారిపై వైసీపీ శ్రేణులు వారిపై దాడులకు పాల్పడుతుంటే ముఖ్యమంత్రి పెత్తందారుల పక్షాన నిలుస్తున్నరని మండిపడ్డారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచక విధానాలు, అవినీతి.. దోపిడీలపై ప్రజల్ని చైతన్యం చేయటం ప్రధాన కర్తవ్యంగా పనిచేయాలని సూచించారు. బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ హామీలను ఇంటింటికీ తీసుకువెళ్లాలనీ, ఓటరు జాబితాలను పరిశీలన చేయాలని బుద్ధప్రసాద్ సూచించారు.

చల్లపల్లి మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు అధ్యక్షతన జరిగిన సభలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మండలి వెంకట్రామ్, తెలుగు మహిళా జిల్లా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత, ఎంపీపీలు కోట విజయ రాధిక, రావి దుర్గావాణి, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి ఉస్మాన్ షరీఫ్ లు ప్రసంగించగా, ఎన్నారై గుంటుపల్లి నరేన్, పార్టీ నేతలు యార్లగడ్డ శ్రీనివాసరావు, నిడమానూరి దిలీప్ కుమార్, మోర్ల ప్రసాద్, జల్లూరు ప్రసాద్, రావి చిట్టి, చంద్ర వెంకటేశ్వరరావు, మోర్ల శివ, వైస్ ఎంపీపీ పిట్టు వెంకటేశ్వరమ్మ, ఎంపీటీసీలు పైడిపాముల స్వప్న, మాలెంపాటి శ్రీనివాసరావు, రాజులపాటి అంకమ్మ, షేక్ నబీఘోరి, తెలుగు మహిళా నేతలు బండె కనకదుర్గ, మోర్ల జయలక్ష్మి, బోలెం నాగమణి తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# బలహీన వర్గాల ద్రోహి జగన్

**విజయవాడ రూరల్, మేజర్ న్యూస్ :** బలహీన వర్గాల శత్రువు సైకో జగన్నని,రాష్ట్రంలో బాగు పడింది జగన్ కుటుంబం ఒక్కటేనని,మళ్లీ కొత్త నాటకానికి తెరతీసిన జగనాటకదారుడని టి.డి.పి అధికార ప్రతినిధి షేక్ నాగుల్ మీరాఅన్నారు.గురువారం విజయవాడ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ నాయకులు కేశినేని శివనాథ్ (చిన్ని) కార్యాలయం లో ఎస్సీ, బీసీలపై జగన్ రెడ్డి రాక్షస పాలన గురించి పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగుల్ మీరా మాట్లాడుతూ చంద్రబాబు వస్తే జాబ్ వస్తుందనే ఆశ వుందని, జగన్ వస్తే గంజాయి వస్తుందనే ఆశ తప్ప, ఇంకేమీ లేదని తెలిపారు. రాష్ట్రంలో బలహీన వర్గాలతో పాటు,ఏ వర్గ ప్రజలు బాగుపడలేదని, రాష్ట్రంలో ఎవరైనా బాగుపడ్డారంటే అది ఒక్క జగన్ మోహన్ రెడ్డి కుటుంబం ఒక్కటే అంటూ టిడిపి అధికార ప్రతినిధి నాగుల్ మీరా తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.2019 లో బలహీన వర్గాలను మోసం చేసి, అధికారంలో వచ్చిన విధంగా మరోసారి ఈ వర్గాలను అడ్డుపెట్టుకుని అధికారంలో వచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నాడని,ఇవాళ బలహీన వర్గాలు చైతన్యం తెచ్చుకున్నారు. సైకో సీఎం బలహీన వర్గాల మనిషి కాదు,బలహీన వర్గాల ద్రోహి అని అన్ని వర్గాల వారికి స్పష్టంగా అర్థమైందని పేర్కొన్నారు.ఈ రోజు ప్రతి వేదిక మీద నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు, నా మైనార్టీలు అని మాట్లాడుతున్నాడు. నువ్వు అలా అనుకుంటున్నా వేమో,నువ్వు మా మనిషి కాదనే విషయం మా వర్గాల ప్రజలందరూ రాబోయే ఎన్నికల్లో చూపించబోతు న్నారనే విషయం జగన్ తెలుసుకోవాలనారు 34 శాతం వున్న రిజర్వేషన్ ను 24 శాతం తగ్గించి, 16,800 పదవులు రాజ్యాంగ పరంగా రావాల్సిన వాటికి గండికొట్టిన జగన్ రెడ్డి, నువ్వు శత్రువు అవుతావు కానీ,మా మనిషివి ఎలా అవుతావంటూ సూటి ప్రశ్నిస్తున్నాని అన్నారు.మా నిధులు పక్క దారి పట్టించావు, రాజ్యాంగ బద్దంగా ఏర్పడిన బిసి కార్పొరేషన్ లో ఒక రూపాయి లేకుండా,సర్వనాశనం చేశావు, మా బిడ్డల ఆర్థిక చేయూతకి, విద్యావసరాల కోసం, నిరుద్యోగుల ఉపాధి కోసం,మా కార్పొరేషన్ ఉపయోగించుకోకుండా, ఎన్నో కుటుంబాలను సర్వనాశనం చేశావని తెలిపారు. అన్నింటికీ మించి బిసిలపై దాడులు చేస్తున్నావని. తెలుగు దేశం పార్టీకి వెన్నుముక బిసిలేనని,నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీ పెట్టకపోయి వుంటే,మా బిసిలకు గుర్తింపు వచ్చి వుండేది కాదన్నారు.1983కి ముందు బిసిలను ఓటు బ్యాంక్ గా వాడుకున్నారే తప్ప,మాకు రాజకీయంగా అవకాశాలు ఇచ్చినట్టువంటివే లేని,ఎన్టీఆర్ బిసిలో వున్నట్టువంటి యువకులను, చదువుకున్న వాళ్లకు రాజకీయ అవకాశాలు ఇవ్వటమే కాకుండా,ఈ రోజు జడ్పీటీసీ, ఎం.పి.టి.సి., మున్సిపల్ చైర్మన్, మేయర్, జిల్లా పరిషత్ చైర్మన్, స్థానిక సంస్థల పదవుల్లో మా బిసి బిడ్డలు వుండకలుగుతున్నారంటే,దీనికి



కారణం తెలుగు దేశం పార్టీ,నందమూరి తారక రామారావు పుణ్యమే అన్నారు.బిసిలు గొంతులో ప్రాణం వున్నంతవరకు తెలుగుదేశం పార్టీ పక్షానే వుంటారని,మా కుల వృత్తులు పోయాయని,అనాది నుంచి నమ్ముకున్న కులవృతాలు దూరమైనవంటి జీవితాల్లో ఆధునాత యంత్రాలు ఇవ్వాలని, ఈ పోటీ ప్రపంచంలో బిసిలు కూడా పోటీ పడాలని, అనేక ఆధునిక యంత్రాలు ఇచ్చింది చంద్రబాబు నాయుడు ప్రభుత్వం,తెలుగుదేశం పార్టీయేనని పేర్కొన్నారు. ఈ రోజు తెలుగుదేశం పార్టీలో పెరిగిన బిసి బిడ్డలు,ఏ పార్టీలోకి వెళ్లినా, ఏ పార్టీ వేదికపైన అయినా,బిసిలు అంటే ఎన్టీఆర్ పేరు,తెలుగుదేశం పార్టీ పేరు చెప్పక తప్పదన్నారు. కాబట్టి ఈ రోజు బలహీన వర్గాలు ఎస్సీ ఎస్టీలకు 27 స్కీమ్స్ రద్దు చేసి,30వేల కోట్ల రూపాయలు దారి మళ్లించాడని, ఎస్టీ కార్పొరేషన్ కి వెళ్లితే ఒకరూపాయి లేదని,ఇక మైనార్టీ కార్పొరేషన్, ఒక కార్పొరేషన్ గా వుంటే,దాన్ని నాలుగు కార్పొరేషన్లు చేశాడని, నాలుగు కార్పొరేషన్లకు ఒక రూపాయి కూడా ఇవ్వలేదని అన్నారు.ఎస్సీ. ఎస్టీ, మైనార్టీ, బిసి వర్గాల బిడ్డలు విదేశాలు వెళ్లి ఉన్నత విద్యలు అభ్యసించేందుకు విదేశీ విద్య తీసుకువస్తే....దాన్ని కూడా ఈ జగన్ నిలిపివేశాడు. ప్రజలకు ఇచ్చే సంక్షేమ పథకాలకు నియమ నిబంధనలు పెడతావు.. కరెంట్ 300 యూనిట్లు దాటితే సంక్షేమ పథకాలు రావు..నీ బిడ్డలు లండన్ లో చదువుకోవచ్చు.. మా బిడ్డలు ఇక్కడే చదువుకోవాలి. ఫ్యాన్ కి ఓటు వేసినందుకు ఇంట్లో ఫ్యాన్ కూడా తిరగటం లేదు. మాకొ సెంట్ స్థలం ఇస్తావు. ఊరికి 30 కిలోమీటర్ల దూరంలో ఇస్తావు. వర్షాలు వస్తే నడుమ లోతు నీళ్లు..బలహీన వర్గాలు నీ మాయ మాటలు నమ్మటం ఒకసారి అయిపోయిందని,ఒక్క ఛాన్స్ ఒక్కఛాన్స్ అన్నావు, ఇచ్చాము విసిగిపోయామన్నారు. మా బిడ్డలు రోడ్ల మీద వున్నారని, మా పని,మా కష్టం మా బిడ్డలు పడకూడదని, మా బిడ్డలను కష్టపడి చదివించు కుంటే ఉద్యోగాలులేవని అన్నారు. ఈ సమావేశంలో మాజీ నాయి బ్రాహ్మణుల ఫెడరేషన్ చైర్మన్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఇనుకొండ సుబ్రహ్మణ్యం, ఆంధ్రప్రదేశ్ రజక సంఘాల ఐక్యవేదిక సెక్రటరీ కందేటి వీర వెంకటేశ్వరరావు, మైనారిటీ నాయకులు మహమ్మద్ ఇర్ఫాన్ తదితర నాయకులు పాల్గొన్నారు.



## 36వ వార్డులో బాబు ష్యూరిటి భవిష్యత్ గ్యారెంటీ

**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడివాడ 36వ వార్డులో బాబు ష్యూరిటి భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని టీడీపీ శ్రేణులు గురువారం ఘనంగా నిర్వహించాయి. సూపర్ సిక్స్ పథకాలతో రూపొందించిన మేనిఫెస్టోను తెలియజేస్తూ వచ్చేఎన్నికల్లో టీడీపీకే ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా టీడీపీ ఇన్చార్జి వెనిగండ్ల రాముకు వార్డు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. టీడీపీ శ్రేణులు స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి – టీడీపీ జెండా ఆవిష్కరించి, ఇటింటికి టీడీపీ కార్యక్రమాన్ని రాము ప్రారంభించారు. ఈ సందర్భంగా చిరు వ్యాపారులకు వెనిగండ్ల రాము తోపుడు బండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, గుడివాడ జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జి, సీనియర్ టిడిపి నాయకులు డాక్టర్ గోర్జి సత్యనారాయణ, టీడీపీ అధ్యక్షుడు దింట్యాల, జనసేన పార్టీ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, రాంబాబు, లింగం ప్రసాద్, కృసంతవాడ దుర్గారావు, గుత్తా చంటి, రాధాకృష్ణ , కాంచనపల్లి సుబ్రహ్మణ్యం , నిమ్మగడ్డ సత్యసాయి, అందుగుల యేసు పాదం, శ్రీకాకుళపు బాలాజీ, గుడివాడ నియోజకవర్గ టిడిపి జనసేన ముఖ్య నాయకులు, తెలుగు మహిళ, తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్, ఐ.టీడీపీ, టీడీపీ జనసేన అనుబంధ విభాగాల నేతలు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాలంటీర్లే కాదు వారియర్లు



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** వారియర్ల లాగా వాలంటీర్లు ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి గురువారం జరిగిన వాలంటీర్ల పురస్కారాల వేడుకలు అన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్టాత్మకముగా ప్రవేశపెట్టిన గ్రామ, వార్డు వాలంటీర్ వ్యవస్థ గత 4 సంవత్సరాలనుండి చేస్తున్న సేవలకు గాను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సేవా పురష్కారాల కార్యక్రమం “వాలంటీర్లకు వందనం” లో భాగంగా విజయవాడ నగరపాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి 35 వ డివిజన్ బాప్టిస్ట్ పాలెం 191 వ సచివాలయంలో 34, 35, 54, 55, 56 వ డివిజన్ల వాలంటీర్లకు సేవా పురస్కారాలు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్క ఇంటికి సంక్షేమాన్ని చేరుస్తూ కొండ మూలలో అయినా, ఎంత కష్టమైనా సరే ఇంటికి వెళ్లి మరీ సంక్షేమాన్ని అందిస్తున్న వాలంటీర్లకు ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మహోన్నతమైన ఆలోచన వాలంటీర్లకు సేవ పురస్కారాలు అందించడం. వాలంటీర్ల కష్టాన్ని, వాళ్ళు చేస్తున్న సేవ మిత్ర, సేవరత్న, సేవ వజ్ర పేర్లతో పురస్కారాలు అందించటం ఎంతో గొప్ప విషయం అని అన్నారు. గురువారం జరిగిన పురస్కారాల వేడుకలో 247 సేవా మిత్రా పురస్కారాలు వాలంటీర్లకు అందించి, సన్మానించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం ఇంచార్జ్ షేక్ ఆసిఫ్, 35వ డివిజన్ కార్పొరేటర్ బలసాని మణిమ్మ, మున్సిపల్ అధికారులు వార్డ్ సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ధార్మిక సేవలో సామాజిక సేవ మిళితం అభినందనీయం



**విజయవాడ, మేజర్ న్యూస్ :** ధార్మిక సేవలలో సామాజిక సేవలు మిళితం కావడం అభినందనీయమని, మానవ సేవే మాధవసేవ అనే సూక్తికి సరైన నిర్వచనం నిత్య అన్నదాన కార్యక్రమమే కూరగాయలు పంపిణీ అని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. దివంగత ధార్మికవేత్త మండవ కుటుంబరావు స్ఫూర్తితో మరడ నాగేంద్ర (నాగు) ఆధ్వర్యంలో స్థానిక నక్కల రోడ్డు నుండి దాతల సహకారంతో టిటిడి నిత్యాన్నదాన పథకానికి ఉచిత కూరగాయల పంపిణీ వాహనానికి గురువారం జిల్లా కలెక్టర్ పూజా కార్యక్రమం నిర్వహించి జెండా ఊపి ప్రారంభించారు. కాపు కార్పొరేషన్ ఛైర్మన్ అడపా శేషు మాట్లాడుతూ అన్నదానానికి మించిన దానం మరొకటి లేదన్నారు. ఈ కార్యక్రమంలో భాగస్వాములు అయ్యేందుకు ఈ బృహత్కార్యక్రమంలో డాక్టర్ బుర్రా అనూప్, పూజిత, ధూళిపాళ సాయి ప్రశాంత్, సత్య ప్రణతి, శ్రీయాన్ష్ ప్రణవ్, ఆకుల వెంకటేశ్వరరావు, భాగ్యలక్ష్మి, చందన, తరుణ్, ఛాగన్ లాల్, ముత్యాల రిషాన్ తదితరులు పాల్గొన్నారు.